THE ANDHRA PATRIKA-MADRAS.

రాయలసీమకు ఇతోధిక వైద్యచికిత్సాసౌకర్యాలు: మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు హామీ —2 వ పేజీ

ఆంధ్రపత్రిక

నగరంలో అంతర్జాతీయ సంఘ సేవకుల మహాసభ విశేషాలు —6 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 254 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 16-12-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

దేశాభివృద్ధికి గట్టిపునాదులు వేయడానికి జరిగిన ప్రథమ ప్రయత్నమే

కొరియా విషయమై సమితి తీర్మానానికి చైనా తిరస్కృతి

అమెరికా, భారత తీర్మానాలకు, వస్తుతః ఏమీ భేదం లేదట

అధ్యక్షుడు ప్రియర్సన్‌కు చౌఎన్‌లై సమాధానం

న్యూయార్కు, డిశంబరు 14 కొరియా సమస్యకు పరిష్కార మార్గాన్ని సూచిస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఇటీవలచేసిన తీర్మానాన్ని తాము అంగీకరించజాలమని చైనా ప్రధాన మంత్రి చూ ఎన్‌లై అసెంబ్లీ అధ్యక్షుడు లెస్టర్ పియర్సన్‌కు ఈవేళ అధికారరీత్యా సందేశం పంపినట్లు న్యూ చైనా వార్తాసంస్థ వెల్లడించింది

ఈ తీర్మానం న్యాయబాహిరమైనదనీ, అక్టోబరు 24 వ తేదీన జనరల్ అసెంబ్లీ రాజకీయకమిటీలో అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ ప్రతిపాదించిన తీర్మానానికి దీనికీ ప్రస్తుతః వ్యత్యాసం ఏమీలేదనీ, చూ ఎన్ లై తన సందేశంలో ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

ఇండియా ప్రతిపాదించిన ఈతీర్మానం ఖైదీలను స్వదేశానికి వెళ్లనివ్వకుండా నిర్బంధంలో ఉండడానికి అవకాశం కల్పిస్తున్నది. అంతేకాక యుద్ధవిరమణకు బదులుగా యుద్ధాన్ని కొనసాగించడానికే ఈ తీర్మానం దోహదం చేసేదిగా వుంది అంతర్జాతీయ న్యాయాన్యాయాలకు సంప్రదాయాలకు ఈ కృతిపాదనలు వ్యతిరిక్తమనీ, అందువల్ల ఇవి చెల్లనేరవనీ స్పష్టం. తీర్మానాన్ని చైనా ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. అని చూఎన్‌లై తెలియజేశారు.

కొరియా పోరాటం

టెక్నికల్ పట్టణానికి మిలిటరీ ప్రాధాన్యం ఏమీ లేకపోయినప్పటికీ ఐక్యరాజ్యవిమానాలు గతరాత్రి ఆ పట్టణంమీద 3 గంటలసేపు ఎడతెగకుండా దాడిచేశాయనీ, ఈ దాడివల్ల అనేక వందలమంది పౌరులు నిహతులైనారనీ, ఉత్తరకొరియా సైనికాధికారులు ఈవేళ ప్రకటించారు. అయిదు ఐక్యరాజ్యవిమానాలు కూలిపోయినట్లు మరి 7 విమానాలు పాడైపోయినట్లుగూడా వారు వెల్లడిచేశారు.

యుద్ధగ్రస్తాంధ్ర సంప్రతింపులలో పాల్గొంటూ ఉత్తరకొరియా చైనా రాయబారవర్గానికి చెందిన స్థలాలు లారీమీద అమెరికన్ విమానాలు నిన్నటిరోజున దాడిచేశాయనీ, రాయబార వర్గసభ్యులలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారనీ, న్యూచైనా వార్తాసంస్థ నేటి రాత్రి ప్రకటించింది. ఈదాడి కేసాంగుకు పశ్చిమోత్తరంగా 70 మైళ్లలో వున్న పారివాన్‌వద్ద జరిగిందట. లారీ రాయబారవర్గానికి చెందినదని సూచించడానికిగాను దానికి ఎర్రజెండా కూడా ఒకటి కట్టబడివుందట.

కమ్యూనిస్టు శాంతి సభలో విమర్శ

ప్రపంచశాంతి రక్షణకు ఇటలీ ప్రతినిధి ప్రతిపాదనలు

వియెన్నా, డిసెంబరు 14. నేటి రాత్రి యిక్కడ అంతర్జాతీయ శాంతి మహాసభలో, ఇటలీలోని క్రైస్తవ శాంతి ఉద్యమప్రతినిధి అలెగ్జాండ్రా పియాగియో, కొరియాసమస్యా పరిష్కారానికి ఇండియా ప్రతిపాదించిన తీర్మానం ఎంతో సబబుగావుందనీ, రష్యావిదేశాంగమంత్రి ఆండ్రీవిషిన్‌స్కీ ఆ తీర్మానాన్ని ఆమోదించకపోవటం చాలా పొరపాటనీ విమర్శించింది అచ్చపైన ఆ కమ్యూనిస్టు వాతావరణంలో ఇట్టి విమర్శ వినపడుతుందనీ

(3-వ పేజీ చూడుడు)

తుంగభద్ర హైలెవెల్ కాలవ నిర్మాణం

శ్రద్ధ తీసుకుంటానని ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, డిశంబరు 14 : తుంగభద్ర హైలెవెల్ కాలవను నిర్మించటం చాలా అవసరమని, అప్పుడే తుంగభద్ర ప్రాజెక్టుయొక్క పూర్తి వినియోగం ప్రజలకు కలుగుతుందని శ్రీ సంజీవరెడ్డి, నిన్న ప్రధాని శ్రీ నెహ్రూను కోరారు.

శ్రీ నెహ్రూ ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకుంటామని వాగ్దానమిచ్చారట!

ఈ హైలెవెల్ కాలవ నిర్మింపబడుతే, గండికోట ప్రాజెక్టుకు నీరు లభిస్తుంది. (స్వ. వి.)

'శ్రీరాములు గారి స్థితి పూర్తిగా ఆందోళనజనితంగా వుంది'

— వైద్యులప్రకటన

మద్రాసు, డిసెంబరు 15 : శ్రీరాములుగారి పరిస్థితి పూర్తిగా ఆందోళనజనితంగా వున్నదనీ, ఉండుండి సొమ్మసిల్లి జారుతున్నారనీ 58 వ రోజున శ్రీరాములుగారిని పరిశీలించిన వైద్యబృందంవారు తెలుపుతున్నారు.

వైద్యుల ప్రకటన ఇల్లా ఉంది: "119 పౌన్లు నుంచి 85 పౌన్లు బరువు తగ్గిపోయారు. ఇవాళ ఆయన బరువు 84 పౌన్లు. 80 వ తేదీన 94 పౌన్లు ఉన్నారు. ఈ పదిహేను రోజుల్లో మరో పదిపౌన్లు తగ్గారు. హృదయ స్పందనం బలహీనంగాను, త్వరితంగాను ఉన్నది. రక్తపుపోటు 88/78 ఉంటున్నది. నాడి నిముషానికి 104 సార్లు కొట్టుకుంటోంది. స్ఫుటంగాను, క్రమంగాను లేదు. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు నిముషానికి 28 సార్లు చేస్తున్నారు. రొమ్ము పడిశం అల్లాగే ఉంది. దాంతులు తగ్గినవి. ఎక్కిళ్లు, ఉమ్మి తగ్గినవి. నోరు, గొంతుకపుండు అయి పోయి నందున నోరు సరిగా తెరవలేకున్నారు బాగా నీళ్ళుతాగిపిస్తే కొంచెమేళ్లను అతికష్టం మీద మింగుతున్నారు. నోరు దుర్వాసన ప్రారంభమైంది.

"16 గంటలకిపు మాత్రం బంధించింది శ్రీరాములుగారు బాధపడుచున్నారు. మూత్రం అయ్యేట్టు కొంత కలుగుతుంది గాని రావడంలేదు. రాత్రి 12 దాటాక మట్టి పనికి పడేనీటికాపడం పెట్టి మట్టెపట్లు వేసి కొద్దిని ఎనిమా ఇచ్చాక కాస్తలు పౌన్సులు మూత్రం వచ్చింది. మళ్ళీ పచ్చని ఎనిమా ఇచ్చాక ఈ ఉదయం రెండు పౌన్సుల మూత్రం జారీ అయింది. గత 24 గంటల్లో అరు పౌన్సుల మూత్రం వచ్చింది. నిద్ర అప్పుడప్పుడు సొమ్మసిల్లిపోయిన ఛాయలు కనిపిస్తున్నాయి. పడక మార్చినపుడు మాంద్యం కనిపిస్తోంది. పరిస్థితి పూర్తిగా ఆందోళన ఫలితంగా ఉంది"

బులుసు పాంబయూర్తిగారి కార్యదర్శి శ్రీరామ దేశికులుగారు ఈ ప్రకటన చేస్తున్నారు: "ఎంతమాత్రమూ సవ్వడి శ్రీరాములు గారు పరిహింద లేకున్నారు. గావును ప్రేక్షకులు తమ రాకను తగ్గించుకోవలసింది. వారిని చూడటానికి రాకుండా ఉంటే వారికి శ్రేయస్కరం."

ఈ ఉదయం స్వామి సీతారాం, బాలరాజ మహర్షి శ్రీరాములు గారిని చూశారు. వీరు నమస్కారం చేసినప్పుడు వారు ప్రత్యభివందనం చెయ్యాలనే కాంక్ష కనిపించి పగంచెయ్యి ఎత్తగల్గారు గాని పూర్తిగా ఎత్తలేక పోయారు ప్రకృతి వైద్యులు కృష్ణంరాజుగారిని రావలసిందిగా కబురువెళ్లింది. వారి రాకకోసం నిరీక్షిస్తున్నారు సన్నిహితులు గడ్డుపరిస్థితి బాగా వచ్చినటులే భావిస్తున్నారు.

రైళ్లు నిలవడం కూడదు

రైళ్ళునిలపే పద్ధతి కూడదని, దార్ఢ్యపద్ధతి ఏమాత్రం పనికిరాదనీ, దార్ఢ్యవాదన ఏమాత్రం వచ్చినా శ్రీరాములుగారికి అట్టివారు అత్యంత బాధ కల్గించినవారౌతారనీస్వామీసీతారాం తెలుపుతున్నారు.

పంచవర్ష ప్రణాళికపై ప్రజాసభలో ప్రధాన మంత్రి వివరణ

వ్యవసాయం, అల్ప పరిశ్రమలు, గూర్చి నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 15 · పంచవర్ష ప్రణాళిక భారత దేశ సంపూర్ణ చిత్రాన్ని కళ్ళకు కట్టినట్లు మారుతున్నదనీ, దేశ వ్యావసాయిక, పారిశ్రామిక, సాంఘిక, ఆర్థిక స్థితిగతులు సమస్తమూ ఇందులో వివరింపబడినాయనీ ప్రధాన మంత్రి నెహ్రూ నేడు ప్రజాసభలో ఆ ప్రణాళికను ప్రతిపాదిస్తూ అన్నారు.

"మనదేశంలో ఇటువంటి ప్రయత్నం జరగడం ఇదే ప్రథమం. ఇది మనం సాధించిన విశేషం మనం దానిని పంచవర్ష ప్రణాళిక అంటున్నాము. కాని ఆ అయిదులో రెండుఎండ్లు గడిచిపోయాయి. కనక అది వచ్చే 8 ఎండ్ల కే పుద్దేశించిన ప్రణాళిక. కొన్ని పరిమితులకు లోబడి మనం ఈ ప్రణాళిక ప్రారంభించాము. ఎందుచేతనంటే ఇది వరకు జరిగి పోయిన దానినిమనంఅంగీకరించాల్సివచ్చింది. ఈప్రణాళిక దేశంలో ఇకమీదట జరిగే విశేష,సత్వరాభివృద్ధికి పన్నాహ ప్రాయమైనదే నన్న అంశాన్ని సభ్యులు గమనించాలి. ఈ ప్రణాళికను మనం మంచి పునాదులు వేసుకొన్నామంటే రెండవ పంచవర్ష ప్రణాళికను ఇంతికంటే బాగా అనులు చేయగలుగుతాము" అని అన్నారు.

ప్రణాళికలో పరిశ్రమలకంటే వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చాము ఎందుచేతనంటే వ్యవసాయం విషయంలో మనం బలిష్ఠంగా లేకపోతే, మనం నిర్మించదలిచే పరిశ్రమలకు బలమైన ప్రాతిపదికవుండదు ఆహారం విషయం కుంటుపడిందంటే అంతా కుంటుపడిపోయిందన్నమాటే వ్యవసాయ రంగం పటిష్ఠమైతే పారిశ్రామిక రంగంలో త్వరితంగా ముందుకుపోవడం తేలిక అవుతుంది అని నెహ్రూ అన్నారు.

నెహ్రూ తెల్పిన మిగతా అంశాలు: విదేశాల సహాయం – దాదాపు అన్ని దేశాలూ ఇతర దేశాలుచేసిన అనేక విధాలైన సహాయంతోటే పురోగమించాయి అందువల్ల మన విధానంగానీ, కార్యకలాపాలుగానీ లేశమాత్రమైనా మార్పు కొందవలసిన అవసరంలేనప్పుడు అట్టి సహాయం ఎందుకు పొందరాదో నాకు తెలియటంలేదు.

చిన్న పరిశ్రమలు.—మనదేశంలో చిన్న, పెద్ద పరిశ్రమలు రెండింటినీ అభివృద్ధి చేసుకోవాలేగాని మనజీవన ప్రమాణాన్ని పెంపొందించుకోలేము. చిన్న పరిశ్రమలను పెద్ద తరహాలో ఎక్కువ చేసుకోవాలి ఏరకమైన పరిశ్రమను అభివృద్ధిచేసుకొనే ప్రయత్నంలోనైనా అందులో మానవుడు వహించే పాత్రను మరచిపోరాదు

ఆర్థిక ప్రజాస్వామ్యం: మనలక్ష్యం ఆర్థిక ప్రజాస్వామ్యమే అంటే క్రమంగా వివిధ వర్గాలను అంతంచేసి వర్గరహిత సమాజం నెలకొనేటట్లు చేయడమే మన అంతిమలక్ష్యం ధనిక నిర్ధనిక వర్గాలకూ, సర్వావకాశాలూ కలవారికీ, ఎట్టి అవకాశాలు లేనివారికీ కల విపరీత వ్యత్యాసాలను అంతం చేయడమే ఈలక్ష్య సాధనకు ఆటంకమయే ప్రతి దానినీ స్నేహవాతావరణంలో సహకార భావంతో తొలగించాలి.

వ్యక్తివ్యాపారం మన దేశంలో స్వేచ్ఛా వ్యాపారానికి తావులేదని చెప్పేశాము. అయితే వ్యక్తివ్యాపారానికీ, సమూహాధీన వ్యాపారానికీ అవకాశమిచ్చాము. అయితే వ్యక్తి వ్యాపారానికిచ్చే ప్రోత్సాహం దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి భిన్నంగా వుండదు అంటే వ్యక్తివ్యాపార స్వేచ్ఛ పరిమితమై వుంటుందన్నమాట.

మరగలాను, డిశంబరు 15 : కలకత్తా మెయిలు 6 గంటలు పూరీ పాసింజరు 16 గంటలు ఆలస్యముగ వస్తున్నట్లు ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది ఇక్కడికి ఉదయం ని 6-50 లకు రావలసిన కలకత్తా మెయిలు సా. 2-0 గంటలకు వచ్చింది విజయవాడ నుండి వేసిన డూప్లికేటు ఫాసింజరు ఒకటి 3 గంటలకు వచ్చింది.

త్వరలో ప్రత్యేక రాజకీయకమిటీ సమావేశం

ఐక్యరాజ్య కార్యాలయం, డిసెంబరు 15. కొరియా విషయమై జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని చైనా ప్రభుత్వం తిరస్కరించింది గనుక యిక ఈ తిరస్కరణను దృష్టిలో పెట్టుకొని అనంతరం కర్తవ్యాన్ని విచారించేనిమిత్తం జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు లెస్టర్ పియర్సన్ త్వరలో రాజకీయ కమిటీ ప్రత్యేక సమావేశం జరిపిం చగలరని భావించబడుతున్నది

పెకింగు రేడియో ప్రసారం చేసిన వర్తమానం ప్రకారం చైనా ప్రభుత్వం తన ప్రత్యుత్తరాన్ని పియర్సన్‌కు ఆదివారంనాడు పంపించింది. కాని నిన్నరాత్రి బాగాపొద్దుపోయిన తర్వాతి విచారిస్తే అప్పటికింకా ఆయనకు ప్రత్యుత్తరం చేరలేదని చెప్పారు.

మధ్యప్రాచ్యంలో నవచైతన్యం

జనరల్ నజీబ్ ఉద్ఘాటన

కైరో, డిశంబరు 14: అరబ్బు దేశాలలో సామ్రాజ్యతత్వ ప్రభుత్వానికి తావులేదు ఈ ప్రాంతపు భవిష్యత్తు ప్రజల అభిమతానుగుణంగా నే రూపొందుతుంది. మామీద ఎక్కడి ఆధిపత్యాన్నీ మేము అంగీకరించం. అని తూర్పు ప్రధాని జనరల్ నజీబ్ అన్నారు.

సిరియా పీఠము కల్నల్ అదీబ్ షిషక్లీ ఇక్కడికి వచ్చిన సందర్భంలో ఆర్మీకదళ క్లబ్బులో ఒకసభ జరిగింది. షిషక్లీ ప్రసంగించాక ఆయనకు బహుమతులు చెబుతూ, అరబ్బు ప్రాంతమూ, మధ్యప్రాచ్య దేశాలన్నియూ మేల్కొన్నవనీ ఇక నిద్రించవనీ కూడా నజీబ్ అన్నారు.

తూర్పు షిషక్లీ రాక, అరబ్బు సమాఖ్య ఏర్పాటుకు దోహద మవుతుందని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు.

కైరోలోని పాకిస్తాన్ రాయబారి

'మర్యాదానర్హుడైన మనిషి'గా ప్రకటించాలని భారత ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: కైరోలో పాకిస్తాన్ రాయబారిగా వుంటున్న హాజీ అబ్దుల్ సత్తార్ సేఠ్‌ను భారత ప్రభుత్వం 'మర్యాదానర్హుడైన మనిషి'గా ప్రకటించ తలుస్తున్నదని రాజ్యసభలో నేడు పునరా బాబు జగజీవన్ రామ్ అజిత్ ప్రసాద్ జైన్ వెల్లడించారు

ఇ. కె. ఇంబిచిబావ్వ నేడు ఈసేఠ్ ఈయేడాది జనవరిలో మలబార్ పల్లి, అక్కడి ముస్లింలీగర్లతో మంతనాలు జరిపిన విషయమై ప్రశ్నించగా జైన్ ఈ విధంగా సమాధానం చెప్పారు: సేఠ్ మలబార్ మంతనాల విషయం మద్రాసుప్రభుత్వం మార్చిలో పంపిన నివేదికవల్ల తెలిస్తింది. అక్కడ ఆయన ముస్లింలీగర్లతో కొందరితో రహస్య మంతనాలుజరిపి, వారికి కొన్ని సలహాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆయన వైఖరి చాలా అభ్యంతరనీయమైనదని ఈ ప్రభుత్వం భావిస్తున్నది.

బ్రాడ్‌కాస్టింగ్ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక

ఆరు కొత్త స్టేషన్‌లు; మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 14 : ఆలిండియా రేడియో పంచవర్ష ప్రణాళికననుసరించి కొంగుర్లూరు, ఇందూర్, పూనా, జోధ్‌పూరు, గ్వాలియర్, రాజకోటలలో బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్లు స్థాపించబడ నున్నవని సమాచార ప్రచారశాఖవారు నేడు ప్రకటించారు ఈ పథకం ఏ, బి, సి, రాష్ట్రాలకు వర్తిస్తుంది 1955-56 సం॥ లో పూర్తి అవుతుంది. పెట్టుబడి ఖర్చు 352 లక్షల రూపాయలు. బొంబాయి కలకత్తా మద్రాసులలో మహా శక్తివంతములైన షార్టు వేవ్ ట్రాన్స్ మిటర్లను స్థాపిస్తారు ఇవి ఆ ప్రాంతం లోని ప్రదేశాలకు, ఇతర రాష్ట్రాలకు విదేశాలకు వార్తలను పంపగలుగుతవి.

బొంబాయి, కలకత్తా, అహమ్మదాబాదు లెంగుర్లూరు, అలహాబాదు, జలందర్లలో చాలా శక్తివంతములైన మధ్యరకపు ట్రాన్స్ మిటర్లను నెలకొల్పుతారు. జాన్‌పూరు, గౌరమతీ, మద్రాసు, ఇందూరు, హైదరాబాదులలో సామాన్యశక్తికల మీడియమ్ వేవ్ ట్రాన్స్ మిటర్లను, పూనా, జయపూరు జోధ్‌పూరు, గ్వాలియర్ రాజకోటలలో తక్కువ శక్తికల మీడియమ్ ట్రాన్స్ మిటర్లను యేర్పరుస్తారు.

కలకత్తా మద్రాసులకు కొత్తమూడియో భవనాలు యేర్పడుతవి. న్యూఢిల్లీ బ్రాడ్‌కాస్టింగ్ భవనాన్ని విస్తరిస్తారు.

దేశంలో విదేశీ వ్యాపార విస్తృతిని అరికట్టాలనే ప్రభుత్వ సంకల్పం

కలకత్తా అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్సు వార్షిక సభలో వాణిజ్యమంత్రి ప్రకటన

కలకత్తా, డిసెంబరు 15 · కలకత్తా అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్సువారిసభలో మాట్లాడుతూ, ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి విదేశీ పెట్టుబడి విషయమై భారతప్రభుత్వం వైఖరి ఏమిటో స్పష్టంచేశారు 1949 లో ప్రధాని నెహ్రూ ఈ విధానం స్వరూపాన్ని వివరించారు. అందులో మార్పు ఏమీవుండదు అయితే వాణిజ్యంలోమాత్రం ఈ విదేశీ పెట్టుబడికి నిరవధికమైన విస్తృతిని కల్పించడం ప్రభుత్వం విధానం మాత్రంకాదు అని ఆయన అన్నారు

ప్రస్తుతం దేశంలోవున్న విదేశీ కంపెనీలు వస్తూత్పత్తికి, వ్యాపారానికి అనువుగా స్వంత వ్యవస్థలను పెంచుకుంటూ వుండటంచూస్తే నాకభయమౌతున్నది పూర్వం ఈ వ్యాపారం అంతా భారతీయుల చేతుల్లోవుండేది ఇప్పుడు దాన్ని విస్తరించేయడానికి జరుగుతున్న ఈ ప్రయత్నాన్ని చూస్తే మనస్సు చాలా కష్టంకల్గుతున్నది అన్నారు

ఇప్పుడు గూడా కొన్ని కొన్ని దేశాలనుంచి, తమ తమ వాణిజ్యాలను అభివృద్ధి చేసుకోవయ్యాలని కోరుతూ, అభ్యర్థనలు అధ్యర్పస్తున్నట్లు శ్రీ కృష్ణమాచారి వ్యక్తంచేసారు ఇట్టి విషయాలలో ప్రభుత్వం తన పిటోను ఉపయోగించడానికి కంకిస్తున్నా, ఇట్టి రకమైన విదేశీ వ్యాపారానికి దేశంలో వ్యాప్తికల్పించడం ప్రభుత్వానికి ఎంతమాత్రం ఇష్టంవున్న విషయం కాదు అని ఆయన స్పష్టంచేసారు.

ఇండియాలో వున్న భారతీయేతర వాణిజ్య వ్యవస్థలు పారిశ్రామిక వ్యవస్థలు, పెద్ద పెద్ద ఉద్యోగాలనుగూడా భారతీయం చేయడానికి పూనుకోవాలని ఆయన సూచించారు, అంతేగాక, ఇన్సూరెన్స్, షిప్పింగు మొదలైనా భారతీయ వ్యాపారాలకు, తమ పరిశ్రమలకు పనికివచ్చే సరకులను తయారుచేస్తున్న దేశీయ వ్యవస్థలకు, ఈ విదేశీ కంపెనీలు ఉత్సాహాన్ని కల్పించడం గూడా తుంచిదని శ్రీ కృష్ణమాచారి పలహా ఇచ్చారు ఈ విధంగాచేస్తే, మీ స్థితి బాగుపడుతుంది. దేశంలో వారియందు విశ్వాసం కుదురుతుంది. ప్రభుత్వంఇచ్చే హామీలకన్నా, ఈ రకమైన విశ్వాసం కుదరడం అన్నివిధాలా మంచిది అని ఆయన అట్టి కంపెనీలవారికి తెలియజెప్పారు.

టోకు ధరలు పడిపోవడం విషయమై ఈ సంఘం వెలడించిన అనుమానాలకు ప్రత్యుత్తరం ఇస్తూ, ధరలు తగ్గినమాట నిజమే అయినా, 1930 లో వంటి మాంద్యం మాత్రం ఎన్నడూ జరగదు ప్రభుత్వంతో విషయమై అన్ని జాగ్రత్తలుపడివున్నదనిఆయన చెప్పారు

పన్నులు, ప్రభుత్వంవారి పన్నుల విధానం మొదలైన విషయాలను గూర్చి శ్రీ కృష్ణమాచారి ఈ విధంగా చెప్పారు ఎట్లా పడితే అట్లా పన్నులు వేయడం భావ్యంకాదని అందరికీ తెలిసిన విషయమే. అయితే పన్నులు వేస్తున్నారని, ఉత్పత్తి తగ్గించినా, డిమాండును సంకుచితం చేసినా, ప్రభుత్వం ఇతర మార్గాలను అనుసరిస్తుంది, అందులో తప్పేమీ లేదు, పోతే మరణసుంకాల విషయం

(3-వ పేజీ చూడుడు)

'పాకిస్తాన్‌కు పాస్‌పోర్టు విధానం రద్దు చేయాలి'

కాంగ్రెసీకి మహాసభ తీర్మానాలు

న్యూఢిల్లీ, డిశంబరు 14 : ఉభయ బెంగాలులమధ్య నిర్నిబంధ ప్రయాణాలకు పూర్వకాశం వుండాలనీ, పాస్‌పోర్టు విధానాన్ని వెంటనే రద్దుచేయాలనీ అఖిలభారత కాంగ్రెసీకుల మహాసభ వారు తీర్మానించారు

సర్దార్ హుకుంసింగ్ అధ్యక్షతన నిన్న ప్రారంభమైన ఈ మహాసభ నేడు ముగిసింది కాంగ్రెసీకులకు పునరావాస సౌకర్యాలు కలిగించడంలో భారత, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల జాప్య వ్యవహారాన్ని నిరసిస్తూ, ఈ విషయమై పరిశీలించి, భవిష్యదేర్పాటుల విషయమై సిఫార్సులు చేసేందుకు వెంటనే అధికార విచారణ జరిపించాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు. పునరావాసపు పేర్పాట్లు త్వరితంగా జరిగేటందుకు ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటుచేసి, అది పునరావాసశాఖ మంత్రికి బాధ్యతవహించి, కాంగ్రెసీకి సంఘాల సంప్రతిస్తూ పని చేసేలా చేయాలనికూడా కోరారు

అబలసుధ

స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల తుదిమవ్యాధులకు చాల ప్రశస్తమైనది. అకాల జబ్బు ఋతురక్తము కొనుగా శరీరకాపోవుట, లేక మిక్కుటముగా ప్రవించుట, ఋతుశూల, యోనిశూల, ఒడలునొప్పులు, నడుమునొప్పులు, తలనొప్పులు, సుంకెదడ, కాళ్లులాగుట, చిన్నపూసలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము పీచ్చిపట్టుండుట, పైత్యనికారములు, శిరీరము కృశించుట, అగుచి, ఒలీపతి, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది సంధ్యా స్త్రీలు తప్పక సంతోషవతులగుదురు. సీసా 1-కి రు 8/- పోస్టేజి 0-14-0

ఇండియన్ మెడిసన్ హౌస్ (24), లక్ష్మీటాకీస్ రోడ్డు విజయవాడ—3

త్వరలో విడుదల!

అవర్ ఇండియా ఫిల్మ్సు, మద్రాసు-17.

గంటల పంచాంగం

నందన సం॥ మార్గశీర్ష బు॥ చతుర్దశి 1952 సం॥ డిసెంబరు 16 మంగళవారం మం॥ చతుర్దశి ప 9-38 త్యే రే 4-18 వర్జ్యం ప 10-58 ల 12-24 సు బు॥ అమృతాస్య డిసెంబరు 17 బుధవారం బు॥ అమృతాస్య ఉ 7-29 సు ప్రతిపదు రె 5-5 మూ రా 2-37 వర్జ్యం ప 11-44 ల 1-18 సు.

ఆంధ్రపత్రిక

ఒకరు చేయకి యొకపింటికి పరవిరి యుప్రియము తన సుపుత్రుల కగు లా కొరుకుకు నవిపేయుటివి వరాయుమా పరమపర్మపదము కెల్లన్. (మహాభారతము)

నందన సం॥ మార్గశీర్ష బు॥ చతుర్దశి మంగళవారం

సాంఘిక సేవ

ప్రపంచ సాంఘిక సేవావారాయణుల అరవ వార్షిక మహాసభ మొన్న చెన్నపట్నంలో ప్రారంభమైంది. ఇట్టి సమావేశం ఆసియాఖండంలో అందులో భారతదేశంలో జరగడం ఇదే ప్రప్రథమం. అంతర్జాతీయ సాంఘిక సేవా ప్రవీణులతో భారత సామాజిక సేవాభిలాషులు ప్రత్యక్ష పరిచయాన్నీ, సన్నిహితత్వాన్ని ఏర్పరచుకోడానికి ఈ సమావేశం ఒక మహదవకాశాన్ని ప్రసాదిస్తుందనే చెప్పవలసి వుంటుంది; ఒకరి భావాలను మరొకరు అవగాహన చేసుకోడానికి విశేషంగా తోడ్పడి తీరుతుంది.

రాష్ట్రపముఖ్యమంత్రి రాజాజీ సమావేశానికి తమ శుభాకాంక్షలను అందజేస్తూ "ఈ మహాసభ వెనుకబడిన దేశంలోని చాలా వెనుకబడి వున్న ఒక రాష్ట్రంలో అతిపేద రాజధానిలో సమావేశమవుతున్నది." అన్నారు.

మనదేశం ఆర్థికంగా, పారిశ్రామికంగా చాలా వెనుకబడి వున్నదే కావచ్చు; అందులో మన రాష్ట్రం అతి పేదదే కావచ్చు. అయినప్పటికీ గాంధిజీ అడుగుజాడలలో నడిచిన మన దేశం సాంఘిక సేవానిరతిలోనూ, మానవశాంతి అభ్యుదయాలకాంక్షలోనూ, సాంప్రదాయసిద్ధంగా వస్తున్న వైజ్ఞానిక విశిష్టతలోనూ ఏ యితర దేశానికీ ఎప్పుడూ తీసిపోలేదు, తీసిపోదు. శాంతియుతమైన, అహింసాత్మకమైన పద్ధతుల ద్వారా జయం సాధించిన స్వాతంత్ర్యమే ఇందుకు నిదర్శనం 'శాంతిరస్తు; సుస్థిరస్తు; పుష్టిరస్తు; ఆరోగ్యమస్తు; ఐశ్వర్యమస్తు' అని నిత్యం చెప్పుకునే ఆశీర్వచన వాక్యాలు, 'సంఘం శరణం గచ్ఛామి' అనే బుద్ధ సూక్తి స్వీయశ్రేయస్సును ఎంతగా కాంక్షిస్తామో, సోదర మానవ శ్రేయస్సును కూడా అంతగాఢంగానే అభిలషిస్తామనడానికి తార్కాణాలు.

సాంఘిక సేవకుపరమలక్ష్యం ధార్మికదృక్పథంతో కూడిన స్వార్థరాహిత్యం కులమత వివక్షతలకుగాని, దేశ, కాల, రాజకీయ సరిహద్దులకు గాని ఈ సామాజిక సేవారంగంలో స్థానం లేదు. భారత సాంఘిక సేవా సభ అధ్యక్షుడు డా॥ జీవరాజ్ మెహతాగారు "ప్రపంచంలో మానవుడికి ఎక్కడ ఏ దుస్థితి సంఘటిల్లినప్పటికీ రాజకీయ, ఆర్థిక సరిహద్దులను లెక్కచేయక సాంఘిక సేవకుడి హృదయం దాని పరిష్కారం లో చేతనైన సహాయం చేయాలనే పరితపిస్తుంది," అని చెప్పినమాటలు గమనార్హమైనట్టివి.

మానవ సమాజ బహుముఖాభివృద్ధికి ఆధునిక ప్రభుత్వాలు సమగ్ర పథకాలు రచించుకొని కృషి చేస్తున్నవి. దారిద్ర్య నిర్మూలనంద్వారా మానవసౌఖ్యాన్నీ, జీవన స్థాయినీ పెంపొంద జేయాలన్నదే ఈ పథకాల పరమలక్ష్యం. ఈ కృషి ఫలితంగా మానవసమాజం కొన్నిప్రయోజనాలను చేకూర్చుకున్నప్పటికీ; ఎప్పటికప్పుడు జటిలమైన కొత్త సమస్యలనుకూడా ఎదుర్కొనవలసివస్తుంది. ఒకవైపు నిర్మాణ కార్యక్రమాన్ని సాగిస్తూనే, ఈ సమస్యలనుకూడా మరొకవైపు పరిష్కరించుకొనవలసి వుంటుంది. ఈ పరిష్కార సాధనలో మానవ శ్రేయోభివృద్ధిని వాంఛించే అనధికార సంస్థలు, వ్యక్తులు కూడా ప్రభుత్వానికి చేయూతగా ప్రముఖపాత్రను నిర్వహించడం జరుగుతుంది సాంఘిక సేవకుడి కార్యక్షేత్రం ఇదే

సంఘసేవ కూడా ఒక విధమైన కట్టుబాటుతో సాగితేనే గాని ఉత్తమ ఫలితాలు లభ్యం కావు. ధార్మికబుద్ధిగల ఒక వ్యక్తి దైన్యావస్థలో వున్న మరొక అభాగ్యుడికి సహాయపడవచ్చు; అది కేవలం వ్యక్తిగతమైన ధర్మమే అనిపించుకుంటుంది. ధర్మబుద్ధిగల వారందరిపద్దా సహాయం సేకరించి పదిమంది అభాగ్యులకు క్రమపద్ధతిలోచేసే మేలు సాంఘిక సేవ అవుతుంది

మిగతా అన్నిరంగాలలో కంటే సామాజిక సేవారంగం అంతర్జాతీయ సహకారానికి అత్యుత్తమమైనదని శ్రీమతి రాజకుమారిఅమృతకౌర్ చేసిన సూచన నిర్వివాదమైనట్టిది.

మద్రాసులో ప్రారంభమైన అంతర్జాతీయ సాంఘిక సేవా మహాసభ ఆరురోజుల పాటు జరిగే కార్యక్రమంలో వెనుకబడిన దేశాల అభివృద్ధి దృష్ట్యా-ముఖ్యంగా భారతదేశ అవసరాల దృష్ట్యా-సమచితమైన నిర్ణయాలు చేయగలదనే ఆశిస్తున్నాము.

నల్లగొండజిల్లాలో ఆయుధాల అప్పగింత

కమ్యూనిస్టులు జాగుచేస్తున్నట్లు కలెక్టరు ప్రకటన

సూర్యాపేట, డిసెంబరు 18: నల్లగొండజిల్లా ఇప్పటివరకు కమ్యూనిస్టులచే 15 ఆయుధాల మాత్రమే అప్పగింపబడ్డాయని, ఆయుధాల అప్పగింత కార్యక్రమంలో ఇంతకంటే చురుకుదనం ఏమీ లేదనీ, నేడు జిల్లాకలెక్టరు మాఖారికి చెప్పారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, తారివద్ద ఉన్న ఆయుధాలలో కామమాత్రంగా పై 15 ఆయుధాలు ప్రభుత్వానికి అప్పగించారు. తారివద్ద ఉన్న ఆయుధ సంపత్తిలో, ఇవి కొన్నిమాత్రమేనని కూడా వివరించారు.

లేవిధాన్య నేకరణగూర్చి మాట్లాడుతూ, 12 రూపాయిలు రివిన్యూశిస్తు చెల్లించువారికి, లేవీ మాఫీ చేయబడింది. అపై రివిన్యూశిస్తు చెల్లించువారికి; ప్రభుత్వపు స్కీములననుసరించి లేవీ ధాన్యసేకరణ జరుపబడునని చెప్పారు. వర్షాలు లేక పరిపంట కరువుగా మాత్రమే పంట పండింది. కొన్ని చోట్ల మరీ తక్కువగా పండింది. ఈ విషయం, ప్రభుత్వం గమనించి, లేవీధాన్యంలో పై మార్పులు గావించినట్లు గా తెల్పారు.

రాష్ట్రపతికి భూటాన్ మహారాజా కానుకలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18: భూటాన్ మహారాజా భారత రాష్ట్రపతికి ఒక వెండి పళ్లెమూ, చేతితో నేసిన పట్టు వస్త్రాలూ కానుకగా పంపారు. మహారాజా పట్టాభిషేక సమయంలో రాష్ట్రపతి కానుకలు పంపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపినదే. ప్రధాన మంత్రికూడా ఒక జత వెండిపాత్రలూ, పట్టు వస్త్రాలూ కానుకగా

గడ్డు సమస్య



— నేషనల్ హెరాల్డ్.

ఉపవాసదీక్ష విరమించండి

మరోసారి శ్రీరాములుగారికి పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 14: "మీరు నిరాహారదీక్ష విరమిస్తేగాని మీరు ఇంతత్యాగం చేసి మా ఆంధ్రరాష్ట్ర సిద్ధి కనుగుణంగా మున్ముందు ఇంతిచర్యలు తీసుకోవడం సాధ్యంకాదన్న నమ్మకం మాకు కలిగింది. కనుక ఈ కఠోరవ్రతం విరమించవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము" అని 18 మంది పార్లమెంటుసభ్యులు శ్రీ పొట్టి శ్రీరాములుగారికి మరొకసారి తంతిద్వారా యీ వేళ విజ్ఞప్తి చేశారు.

వీరందరూ పార్లమెంటులోని తెలుగు సభ్యులే. నిరాహారదీక్ష విరమించమని శ్రీరాములుగారిని అభ్యర్థించ వలసిందిగా ఈ 18 మంది పార్లమెంటుసభ్యులు శ్రీ ప్రకాశం, స్వామి సీతారాం, బులుసు సాంబమూర్తిగార్లను గూడా తంతిలో అభ్యర్థించారు.

చెన్నపురిలో రాష్ట్రప్రబోధం

మద్రాసు, డిసెం 15. ఆంధ్రరాష్ట్రోద్యమానికై శ్రీ పొట్టి శ్రీరాములుగారు పూనికతో చేస్తున్న నిరాహారదీక్షను పురస్కరించుకొని ఆంధ్రరాష్ట్ర సేవాదళానికి చెందిన శ్రీయుతులు పి. ఎస్. మూర్తి, జి. ఎస్. నారాయణ, స్థానం రంగారావు ప్రభృతులు ఈ వేళ ఉదయం జార్జిటౌను సెంట్రల్ స్టేషన్ నుండి కొండితోపు ప్రాంతాలలో రాష్ట్రప్రబోధం చేశారు. ఆంధ్ర హరిజన సేవా సమితి యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. శ్రీరాములుగారి త్రిసూత్ర వేళంయొక్క లక్ష్యాలను గురించి శ్రీ ప్రత్తి శేషయ్యగారు సమావేశంలో వివరించి ఈ నెల 17 వ తేదీన నగరంలో హర్తాళ్ జరుపవలసిందిగా ఉద్బోధించారు.

శ్రీరాములుగారి త్రిసూత్ర వేళం సందర్భంలో జార్జిటౌను యువజన సంఘం సమావేశం యీ నెల 14 వ తేదీన శ్రీ పొన్నూరి బాలసుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎన్నాని సుబ్రహ్మణ్యం, మాతే వారాయణరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు. శ్రీరాములుగారి నిరాహారదీక్షపట్ల హామభూతి యీ నెల 17 వ నగరంలో హర్తాళ్ జరపాలనీ, అందుకు యువజనులు సహకరించాలనీ కొన్ని తీర్మానాలు చేశారు.

భీమవరంలో ఆంధ్ర రాష్ట్ర సత్యాగ్రహోద్యమం

శ్రీయుతులు జి. అబ్రహాము, కె. వెంకటేశ్వర్లు ప్రభృతులు ఈ నెల 11 వ తేదీన ఆంధ్ర రాష్ట్ర నిరాకాంక్షలతో సత్యాగ్రహం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలవద్ద నిరాహారాలు చేశారు. రిజర్వు పోలీసు దళంవారు సైవారిని ప్రభుత్వ కార్యాలయాలలోకి వెళ్ళనివ్వలేదు.

గుంతకల్లు విద్యార్థుల పాదుభూతి సభ

స్థానిక ఎస్. కె. పి. హైస్కూలు విద్యార్థులు మద్రాసు కాపవ సభ్యులు శ్రీ ఎ. రామప్పగారి అధ్యక్షతన ఈ నెల 11 వ తేదీన శ్రీరాములుగారిపట్ల పాదుభూతిసభ జరిపారు. శ్రీరాములుగారి దేశసేవ, ధర్మ నిరతిని గురించి అధ్యక్షులు ప్రసంగించిన తరువాతి విద్యార్థులు శ్రీరాములుగారిపట్ల గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. ఆ తరువాత శ్రీరాములుగారిచేత త్రిసూత్ర వేళం విరమించ చేయవలసిందిగా అభ్యర్థిస్తూ ప్రకాశంగారికి విజ్ఞప్తి చేశారు.

గూడూరు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

గూడూరు, డిసెంబరు 15: సత్వరం ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటు చేయవలసిందిగ కోరుతూ గూడూరు మునిసిపాలిటీ తీర్మానం చేసింది. ఈ తీర్మానము కౌన్సిల్ తీసుకున్న నిమిత్తము ముఖ్యమంత్రి రాజగోపాలాచారి, ప్రధానమంత్రికి పంపారు.

మద్రాసు ప్రభుత్వ సహకార మంత్రి పంతులయ్యగారు న్యూఢిల్లీ ప్రక్కన 'ఆల్వార్' అనే కాఫీ హోటలుకు గత ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భం, తమ ప్రభుత్వపు [illegible]

అదీ - ఇదీ - అన్నీ

రాయలసీమలో ఒప్పందంగురించి అసెంబ్లీలో శ్రీ రాజగోపాలాచారి నెహ్రూ మనస్సు తెలుసుకోవడం గారు అన్నమాటలను అందరూ అపార్థం చేసుకున్నారు!

నెహ్రూ మాటలను, భావాలను మద్రాసు ముఖ్యమంత్రి అపార్థం చేసుకున్నారని అంతా అనుకుంటే, ఇప్పుడు రాజాజీ తమ నెహ్రూ అభిప్రాయాన్ని, పరిగ్రహించి అర్థం చేసుకుని అది అందరికీ అర్థమయ్యేలాగా చెప్తే, తన 'అర్థాన్ని' అపార్థం చేసుకున్నారని అంటున్నారు.

అసెంబ్లీలో రాజాజీ అన్నమాటలను తప్పుగా వినడం జరగలేదు; కాని విన్న మాటలను తప్పుఅర్థం చేసుకోవడం జరిగింది.

* * *

రాజాజీ అన్నమాటలను తప్పుగా విని, తప్పుగా అర్థంచేసుకొనివుంటే, సరిగ్గావిని, సరిగ్గా అర్థం చేసుకున్నట్లయ్యేది-రెండు నెగటివ్‌లు ఒకపాసిటివ్ అయినట్లు!

అలా కాకపోయినా నెహ్రూ అభిప్రాయం ఏమైవుంటుందా అని రాజాజీ విచారించినంతగా, రాజాజీ అభిప్రాయం ఏమైవుంటుందా అని మిగతావారు ఆలోచించివుంటే ఇన్ని చిక్కులు రాకపోవు.

* * *

అసెంబ్లీలో ఈ నెహ్రూ భావాన్ని అందరికీ అర్థమయ్యేటట్లు చెప్పి దాదాపు రెండు రోజులు మాచారు ఎవరైనా తన అభిప్రాయాన్ని సరిగ్గా గ్రహించారేమోనని.

ఏమీలాభం లేకపోయింది. కాబట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశాలక్ష్యాన్ని సరిగ్గా అర్థంచేసుకోలేకపోయిన ఆంధ్రులు తన ప్రకటనను అసలు అర్థంచేసుకోలేదని తెల్పుకున్నారు.

వెంటనే, ఒకసవరణ ప్రకటనను గాక, వివరణ ప్రకటనను చెల్లడించారు. ఈ ప్రకటనను ఎంతమంది సరిగ్గా అర్థం చేసుకుంటారో చూడాలి.

* * *

ఇంతకూ నెహ్రూ ఆంతర్యాన్ని అర్థంచేసుకొని రాజాజీచేసిన ప్రకటనను అర్థంచేసుకోవడానికి ప్రయత్నించడంకంటే.—

అసలు నెహ్రూ ప్రకటనను అర్థం చేసుకొనడానికి ప్రయత్నించడం ఎక్కువ లాభదాయకమేమో! లాభం సంగతి ఎలావున్నా రాజాజీ మనస్సు తెలుసుకోవడం కంటే పండిట్ నెహ్రూ మనస్సు తెలుసుకోవడం కష్టమైనట్టిది!

* * *

ఒకరొక్కరు పరిగ్గా అర్థం చేసుకోవకపోవడం వల్లనే యథార్థానికి మరి కిన్ని అవర్థాలు ప్రాప్తిస్తున్నవి.

నాయకత్రయ నిర్వేదక విషయమే తీసుకోండి. ముద్రాసు పరగణాన్ని ఎప్పటికైనా ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న దే ఆ నిర్వేదకతకు తీయారు చేసిన వారి ఉద్దేశ్యం అని పట్టాభిగారు తెలిపేవరకూ ఎవ్వరూ తెలుసుకోలేదు.

"ముద్రాసును పరులు కోమన్నారు" అని ఆందోళన చెంది "ముద్రాసును పరులుకోం. ముద్రాసులేని ఆంధ్రరాష్ట్రం వద్దు" అని ఆందోళన చేశాం నినాదాలు ప్రారంభించాం.

పట్టాభిగారు "అసలు విషయం ఇది" అని చెప్తే సరే నని మనం నాయకత్రయ నిర్వేదకను ఆమోదించేవారికి, ముద్రాసేగాక, అసలు రాష్ట్రమే మనకి చెయ్యదాటిపోయింది!

ఇప్పుడూ అంతే అవుతున్నది.

* * *

శ్రీరాములుగారు ఎందుకు ప్రాయోపవేశం చేస్తున్నారో మొన్న మొన్న టవరకూ చాలా మందికి తెలిసినట్లు లేదు!

ఇప్పుడు తెల్పినా అంత ప్రయోజనంలేదు. శ్రీరాములుగారు నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రనిర్మాణానికి గాక ఆంధ్రులకు, అరవలకూ సమ్మతంగా వుండగల ఒక పథకాన్ని పాధించి ముద్రాసు సమస్యను పరిష్కరించాలన్న దానికే ప్రాధాన్యం, ప్రథమస్థానం ఇచ్చారు.

ఇప్పుడు శ్రీరాములుగారిపట్ల సానుభూతి ప్రకటిస్తూ "అందరూ" నిర్వివాద ప్రాంతాలతో వెంటనే రాష్ట్రం ఏర్పడాలి" అని వివాదాలు చేయడం జరుగుతూ వుంది.

* * *

ఇవన్నీ చూస్తే ఎవరికారి వారిది గానే వున్నట్లు కన్పిస్తున్నది.

ఒకరికారికొకరు అడ్డం పోకుండా ఎవరికారిన వారు వెళ్ళడం కూడా ఒక విధంగా మంచిదే సేమో!

అయితే చివరికి రాష్ట్రం వారి రాష్ట్రంలో అయిపోతుందేమో అన్న భయంకూడా కలుగుతున్నది!

మద్రాస్ లేకుండా ముందు రాష్ట్రం; పరిస్థితిబట్టి నగరంకోసం ఆందోళన

సత్వర ఆంధ్రరాష్ట్ర సాధనకు విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుగారి సూచనలు

బొంబాయి, డిసెంబరు 14 · ఆంధ్రులు ప్రస్తుతానికి మద్రాసుపై పట్టును వదులుకొని, (ఆంధ్రరాష్ట్రం ఏర్పడగా) మిగిలే రాష్ట్రంలో ఏర్పడే పరిస్థితులను బట్టి అది (ఆ పట్టు) నిర్ణయం అయేటందుకు అంగీకరించాలని మద్రాసు విద్యామంత్రి డా॥ మల్లవరపు వెంకట కృష్ణారావుగారు నేడిక్కడ అన్నారు

బొంబాయి ఆంధ్ర మహాసభ, మరి అయిదు ఆంధ్ర సంస్థలూ తమకు చేసిన సమ్మానం సందర్భంలో కృష్ణారావుగారు భాషా రాష్ట్రాలలో మిగిలే భాషాధారక అల్పసంఖ్యాకులకు తగు రక్షణలుకల్పించడం అవసరమనికూడా అన్నారు.

1950 లో ఆంధ్రులు ఒక అవకాశం కోల్పోయారు. ఇప్పుడు మరొక అవకాశం వచ్చింది. ఆంధ్రులలో ఆసైక మత్యమే ఆంధ్ర రాష్ట్రానికి ఆటంకం అవుతోంది. ఆంధ్రులు తమ రాష్ట్ర వాంఛను దేశ ఐకమత్యానికి భంగంగా పరిణమించనివ్వరనే నా అభిప్రాయం.

భాషా రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత, ఆ రాష్ట్రాలలోని ప్రధాన ఉద్యోగాలకు దేశంలోగల ప్రతిభావంతులు [illegible] పోటీ తెలుపవలసి అవకాశం వుంటుందనే నేనమనుకొంటున్నాను. ఆ అవకాశం లేక, ఇతర రాష్ట్రాల వారిని తీసుకోరాదన్న నిబంధనలు చేస్తే ఆ రాష్ట్రాలకు మంచి భవిష్యత్తు ఉండదు అని వారన్నారు.

టారిఫ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. వి. నారాయణస్వామి నాయుడుగారు, కృష్ణారావుగారు విద్యారంగంలోనూ, హరిజనోద్ధరణలోనూ చేసిన కృషిని ప్రస్తుతించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ఈ మాసం 17, 18 లలో జరుగవలసిన వివిధ రాష్ట్రాల ఆహారమంత్రుల సమావేశం జనవరి 6, 7 తేదీలకు వాయిదా పడినట్లు తెలిసింది.

రాయలసీమకు ఇతోధిక చికిత్సా సౌకర్యాలు

మద్రాసు మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డాక్టర్ అరుణాచలంగారి హామీ

కర్నూలు, డిసెంబరు 12: రాష్ట్రాభివృద్ధి పథకాలకు డబ్బు కేటాయించడములో రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వవలెనని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని, అలాగే తన శాఖలో చర్య తీసుకొంటున్నానని మద్రాసు మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డా॥ పి. అరుణాచలం గారు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘ సమావేశంలో బుధవారం వెల్లడి చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. విమాధవరావు ఐ. ఎ. ఎస్. గారు అధ్యక్షత వహించారు. క్రొత్త మునిసిపల్ చైర్మన్ యస్. నరసింహారెడ్డిగారు, ఇతర సంఘసభ్యులు, హాజరైనారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ జి తిమ్మారెడ్డిగారు, డైరెక్టరుగారికి వివిధ వార్డులు చూపించారు. వార్డులలో, డా॥ తిమ్మారెడ్డిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని విద్యుచ్ఛక్తి సౌకర్యాలు అభివృద్ధిచేసినందుకు వారిని డైరెక్టర్ గారు అభినందించారు.

సంఘసమావేశానికి డైరెక్టరుగారు హాజరుకావడంవల్ల, ప్యాపల్లిగ్రామంలో టి. బి. శానిటోరియం ఆరోగ్యకరమని రించినచెప్పెదనియు, ఈవిషయములో డైరెక్టరుగారు కృషి చేయవలెనని కలెక్టరుగారు కోరినారు. రాయలసీమలో ముఖ్యంగా ఈ జిల్లాయందు తుయవ్యాధి అతి తీవ్రరూపం దాల్చిందనీ ప్యాపల్లిలో శానిటోరియం నిర్మించితే రాయలసీమ కంతకు ఉపయోగపడుతుందనీ, కర్నూలు, కడప, బళ్ళారి, అనంతపురంజిల్లాలలోని అధికారులు అధికారిణుల సమావేశము జరిపి కావలసినంత విరాళములు ప్రోగు చేయడానికి అనుమతి ఇవ్వవలెనని కోరగా ప్రభుత్వం "ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం కరువువుందన్న కారణంతో ఆ కార్యక్రమానికి అంగీకరించలేదనీ, కరువు అక్కడక్కడి కొన్ని గ్రామాల లో మాత్రము ఉండదనీ పై పెన్సిల్ మార్కు అంగీకరించవలెనని మరల కోరగా ప్రభుత్వం నిరాకరించిందనీ కలెక్టరుగారు చెప్పారు. ఇటీవల ప్రభుత్వం, ఆంధ్రదేశ తుపాను నివారణ నిధినుంచి, శానిటోరియం నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు కేటాయిస్తూ, ప్రజలు మరియొక లక్షరూపాయలు విరాళంగా ఇచ్చినట్లయితే, దానిని ఏర్పరచుటకు సర్వ తీసుకొనెదమని తెలిపారు. కాని జిల్లాలోని ప్రజల దీనస్థితివల్ల, విరాళముల విషయము సాధ్యముకొదవే ఇందులో కేంద్రప్రభుత్వం మద్రాసు ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని శానిటోరియం నిర్మించితే తప్ప వేరేమార్గం లేదనీ కలెక్టరుగా రచ్చారు పోనీ, ప్రస్తుతమునకు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తుయరోగులకుగాను వాలంగు వార్డు నిర్మించడానికి శానిటోరియంకు గాను కేటాయించిన లక్ష రూపాయలు ఖర్చు చేయడానికి అనుమతి కోరగా ప్రభుత్వం నిరాకరించదనికూడ కలెక్టర్ గారు చెప్పారు.

డైరెక్టరు డా॥ అరుణాచలంగారు మాట్లాడుతూ, టి. బి. శానిటోరియంలు ప్రభుత్వంవారు నిర్మించడంలేదనీ, ఇటీవల ఏర్పరచిన ప్రాంతాలలో మునిసిపాల్టీ జిల్లాబోర్డులచే కాని లేక ప్రజల విరాళములతో కాని కట్టిన తరువాత ప్రభుత్వంవారు వాటిని తీసుకొని పడుపుకొన్నారనీ, కర్నూలువిషయంలో మాత్రము కొంతైనా ప్రజలు విరాళాలు ప్రోగుచేస్తే, ప్రభుత్వం కొంత ఖర్చుచేసి వ్యాపల్లిలో శానిటోరియం నిర్మించుటకు అంగీకరించునని యు చెప్పారు.

తరువాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో "బెడ్స్" సంఖ్య ఎక్కువచేయవలసిన అవసరం విశదీకరిస్తూ, జిల్లా మెడికల్ ఆఫీసరు డా॥ తిమ్మారెడ్డిగారు ఇలా అన్నారు. "మూడు సంవత్సరాల నుంచీ రోగులసంఖ్య సగటున 200 కావడం నిన్న ప్రస్తుతం మంజూరయిన "బెడ్స్" సంఖ్య 128 నుండి 200 హెచ్చించవలెనని కోరగా ప్రభుత్వం అంగీకరించకపోతే, కనీసం 154 కు వరకయినా పెంచమని మరల కోరగా దానికికూడ ప్రభుత్వం నిరాకరించారని చెప్పారు.

డైరెక్టరు డా॥ అరుణాచలంగారు 1953-54 వ రెండవభాగపు పథకంలో "బెడ్" సంఖ్య ఎక్కువచేసే విషయానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వబడునని హామీ ఇచ్చారు.

డా॥ డి. యస్. జాకగారు మాట్లాడుతూ, ఈ ఆస్పత్రి సర్వులకు గృహసౌకర్యాలు చాలాదుర్భరంగా ఉందని అందుచే ప్రత్యేకంగా ఆ నిబంధికి 'క్వార్టర్స్' నిర్మించడానికి ప్రభుత్వం తగినంత పూనుకొనవలెనని సూచించారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ తిమ్మారెడ్డిగారు డా॥ జాన్ గారి అభిప్రాయముతో ఏకీభవిస్తూ సర్వులు విసిసించుగృహములు, పూర్వము పేయింగ్ వార్డ్సుగా ఉండి తర్వాత కంపౌండర్ శిక్షణాపద్ధతులకుగాను ఉపయోగించి, ఇప్పుడు సర్వులు విసిసించు పరిస్థితి ఏర్పడినదనియు ప్రత్యేకంగా వారి గృహాలు నిర్మించడానికి పథకం ప్రభుత్వమునకు పంపినానని, అయితే అది మంజూరవలేదని అన్నారు.

డైరెక్టర్ డా॥ అరుణాచలం గారు ఈవిషయం పరిశీలించబడునని చెప్పారు

తర్వాత ఆసుపత్రిలో 'పబ్లిక్ టాంకు' మరుగుదొడ్లు ఏర్పరచవలయునని, కాంపౌండులో 'మెకాడమైజ్' రోడ్లు దుమ్ము నివారణకు గాను వేయవలెనని తీర్మానించబడెను.

ప్రజల విరాళాలతో ఆస్పత్రి వార్డులలో మొత్తం 24 ఎలక్ట్రిక్ ఫ్యాన్లు ఏర్పరచడానికి ఒక అనధికార సంఘం పూనుకొన్నదని జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ తిమ్మారెడ్డిగారు తెలిపారు

అటు తరువాత, శ్రీ యస్. మల్లిరెడ్డిగారిచే బహూకరించబడిన 1,500 రూ. విలువకలు రేడియో, 7 లౌడ్ స్పీకర్లు, రోగుల ఉపయోగార్థం ఆసుపత్రిలో డైరెక్టరు డా॥ అరుణాచలంగారు ప్రారంభోత్సవం జరిపారు.

పిమ్మట కర్నూలుజిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహాసభ డైరెక్టర్ డా॥ అరుణాచలంగారి అధ్యక్షతన జరిగింది.

డా॥ తిమ్మారెడ్డిగారు, తాము అనుభవించినట్టి "Reginal illetles" అనే పేరుల జాడ్యము పై, తిసివయస్కుల ఫోటోల సహాయముతో, ప్రసంగించారు. అసిస్టెంట్ జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ సి. టి. తిలక్ గారు, "ప్రేసుల ఆటంకం" అను జాడ్యంపై మాట్లాడారు. బనగానిపల్లి అసిస్టెంటు సర్జన్ డా॥ శివారెడ్డిగారు "Keratoplasty" అను క్రొత్తగా కనిపెట్టబడిన కంటిచికిత్సపై ప్రసంగించారు. స్థానిక ఆస్పత్రిలో తుయడిపార్టుమెంటులో గౌరవ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డా॥ అయ్యపరెడ్డిగారు "ఎ. పి." అను తుయ చికిత్సపై మాట్లాడారు.

డా॥ సి. టి. తిలక్ గారి వందన సమర్పణలతో మహాసభ ముగిసింది.

మరుసటిరోజు, డైరెక్టర్ డా॥ అరుణాచలంగారి గౌరవార్థం, స్థానిక మునిసిపల్ ఛేర్మన్ యస్. నరసింహారెడ్డిగారు, మునిసిపల్ ఆఫీసులో తేనీటి విందు ఏర్పాటు చేశారు. మాజీ ఛేర్మన్ రావు బహదూర్ జూటూరు రామయ్యశ్రేష్ఠిగారు, మాట్లాడుతూ పట్టణ వైద్యసౌకర్యములు పెంపొందించు ఆవశ్యకతనుగురించి మాట్లాడారు.

డైరెక్టర్ డా॥ అరుణాచలంగారు సమాధానము చెప్పుతూ, మునిసిపల్ డిస్ట్రిక్టుబోర్డు డిస్పెన్సరీలు వాటికి ప్రతి సం॥ కు అగు ఖర్చులు ఇస్తే తప్ప ప్రభుత్వం వాటిని తీసుకొన అంగీకరించడములేదనిరి. కర్నూలు మునిసిపల్ అల్లూపతిక్ డిస్పెన్సరీలో, లేడీ డాక్టరు ఉద్యోగము కనుక చాలా తక్కువ జీతము ఏర్పాటు చేసినందువల్ల ఎవరూ రాకుండా అది ఖాళీగా వే ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీవల మునిసిపాలిటీ, జీతము 150 రూపాయలకు హెచ్చించినా ఎవరు దొరకలేదని తెలుస్తున్నది. కాని ఏమి ఆశ్చర్యము లేదు. ఎందువలనగా, ప్రభుత్వమే, 200 రూపాయలతో జీతము ప్రారంభించదమని ప్రకటించినా, డాక్టరు దొరకడం లేదని, ఖుతీ లేడీ డాక్టరు గారు చెప్పారు. స్థానికప్రభుత్వ ఆసుపత్రి భవనంపై మిద్దెకట్టే విషయం ఆలోచించబడుచునే అది సాధ్యమైతే, తక్కువ ఖర్చుతో ఎక్కువవార్డులు నిర్మించడానికి వీలగునని చెప్పారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరీక్షల ఫలితాలు

విశాఖపట్టణం, డిసెంబరు 11: క్రిందటి నవంబరులో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్. బి. బి. ఎస్. చివరి సంవత్సరపు పరీక్షలలో యీ దిగువ రిజిస్టర్ నంబరుగల విద్యార్థులు ఉత్తీర్ణులయినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం నేడు ప్రకటించింది.

ఒకటవ పార్టు

365 టు 70 72 75 77 79 80 టు 89 91 94 టు 97 99 800 1 2 4 5 9 10 13 16 టు 21 333

పోర్టెక్నిక్ మెడిసిన్‌లో మాత్రమే ఉత్తీర్ణులయినవారు: 376 78 90 98 806-ఎ 7 14 32.

ఆనర్స్ మార్కులతో పాసయినవారు: 271 78 74 306 15.

రెండవ పార్టు

మొదటి శ్రేణి: ఎవరూ ప్యాసు కాలేదు.

రెండవ శ్రేణి: 294 95 302 18 20 26 28 31 36 టు 40 43 44 46 టు 50 52 54 56 58 60 టు 63 67 69 73 75 టు 79.

మెడిసిన్‌లో పాసయినవారు: 297 98 806 19 22 24 33 51 59 64 70 71 74.

సర్జరీలో పాసయినవారు: 290 91 98 99 800 1 5 6 6-ఎ 8 9 10 16 17 25 27 30 34 41 53 55 57 59 64 65 68 71

ఆబ్స్టెట్రిక్స్ జనియాలజీలలో పాసయినవారు: 291 96 97 99 800 1 4 6 6-ఎ టు 10 15 17 19 21 22 25 27 32 34 41 45 55 57 65 66 70.

సంపాదకునకు లేఖలు

బందరు తాళ్ళపాలెం సిటీబస్సు

ఆర్యా, చాలాకాలం ప్రజల ఆంద

క్రికెట్ టెస్ట్

కలకత్తా, డిసెంబరు 15 : ఇండియా పాకిస్తాన్ క్రికెట్ ఆఖరు టెస్టు ఆఖరు రోజైన నేడు టీ వేళకు పాకిస్తాన్ జట్టు రెండో ఇన్నింగ్సులో 6 వికెట్ల నష్టానికి 197 పరుగులు తీసింది.

టీవిరామం అనంతరం పాకిస్తాన్ మరో వికెట్ నష్టానికి మరి 89 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 15:

బంగారం-పండి సేటిమధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి ఎడ్వర్టుబొమ్మ పేల్సుటాక్సుతో సహా రు. 58-0-0

పెట్లాబంగారు తులం రు. 80-14-0

మూడ బంగారు రు. 79-8-0

నీమపండి తులం100 కి రెడి 147-8-0

పండి తులం 1-కి రు. 1-9-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా)

కొత్తబటాని రు. 158-0-0

పేరుశనగనూనె ఎక్సు పెల్లర్ బిలో9% (500పౌ.) రెడి-చిల్లరధర రు. 815-0-0

టెంకాయనూనె (37½ పౌనులు కల అంబుమార్కు రు. 29-8-9

ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా) 29-8-9

ఎస్. ,, రు. 29-4-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిసెంబరు 15: ఇవాళ స్థానిక మార్కెట్‌లో పండి బంగారం ధరలు నిలకడగా వున్నవి.

పండి (100 తు.)	146-146-2-0
బంగారం (1 తు.)	79-79-14-0
పావరిస్	57-4-0

కలకత్తాధరలు : 147-0-0; 80-6-0, పావరిస్ 58-4-0.

దక్షిణ రైల్వే

దక్షిణ రైల్వే గ్రెయిను పాపులకు పచ్చిబియ్యము, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు టెండర్లు.

పై రైల్వే గ్రెయినుపాపులకు పచ్చి బియ్యము, ఉప్పుడు బియ్యము (మధ్య రకం, సూక్ష్మ రకం) సప్లయి చేయుటకు టెండర్లు, చెర్నాక్, జాయింట్ పర్చేసింగ బోర్డు, మదరాసు గ్రూప్, C/o కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ పాపులు, దక్షిణ రైల్వే, సుద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1, వారిచే 5—1—1953 తేది మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకొనబడును.

2. డెలివరీ చేయవలసిన స్థలములు, కావలసిన బియ్యము పరిమాణము దిగువ వివరింపబడినది :

డెలివరీ చేయ కావలసిన స్థలము.	పరిమాణం టన్నులు
1. కాజేపల్లిగూడెం	
2. నిడదవోలు	
3. ఆకివీడు	
4. భీమవరం	
5. కైకలూరు	
6. గుడివాడ	పచ్చి బియ్యము 900
7. మచిలీపట్నం	
8. విజయవాడ	
9. గుడ్లవల్లేరు	ఉప్పుడు బియ్యం 1100
10. భిక్షాద్రకోయల్ (మున్నాచువల్లూరు)	
11. కుత్తేలం	
12. కంభకోణం	
13. నిడమంగళం	
14. మన్నారుగుడి	
15. కోరడచేరి	

3. పచ్చి బియ్యము, ఉప్పుడు బియ్యమునకు వేరు వేరుగా టెండర్లు పంపవలెను. ఒక స్టేషనుకంటె అధికమైన స్టేషనుకు ఒకే టెండరు సప్లయి చేయవచ్చును. అయితే డెలివరీ యివ్వవలసిన ప్రతి స్టేషనుకు వేరు వేరుగాను, రెండు రకముల బియ్యము (ఉప్పుడు, పచ్చి)నకు వేరు వేరుగాను టెండరు ఫారములు పంపవలెను.

4. టెండర్లు పెటదలచినవారు, తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను. ఫారము ఖరీదు క్రింద (ఒక్కొక్క ఫారమునకు) రు. 1/- వంతున సుద్రాసు, పూర్కు టౌన్, దక్షిణ రైల్వే, పే-మాస్టరు అండ్ కాషియర్‌కు చెల్లించి,దిగువ పంతకము వారు ఆఫీసునుండి పెడ్యూలు, స్పెసిఫికేషనుతో సహా టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరు మార్చుకొనరూడదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

5. అంగీకరింపబడిన పరిమాణము ఖరీదులో 75% కు ఖరీదు డెలివరీ యిచ్చిన వెంటనే బట్వాడా చేయబడును.

6. నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు దాఖలు చేయుట, టెండర్లు విచారింపబడుటకు ముఖ్యావసరము. రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు ప్రోఫార్మా దిగువ పంతికందారు ఆఫీసునుండి ఉచితంగా పొందవచ్చును.

7. పన్ను విధింపదగిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లుబడి సర్టిఫికెటు ప్రోఫార్మాలో పంప లేని టెండరుదార్లు ఆవిధంగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును దాఖలు చేయదగ్గదనియు దాని యథార్థతను గురించి అందుకు సంబంధించిన ఇతర కంటాక్సు ఆఫీసరు చేత గూడ పంతకం చేయించి పంపవలెను.

-చేర్మన్,

జాయింట్ పర్చేజింగ్ బోర్డు,

(దక్షిణ రైల్వే కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ పాపులు, దక్షిణ రైల్వే, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు - 1.

15-12-1952.

సంఘాభివృద్ధికి నిర్దుష్టలక్ష్యం; నిర్విరామ కృషి అవసరం

ఇండియాలో జరుగవలసివున్న పనులు: సంఘసేవాసభలో చెస్టర్ బౌల్సు ఉపన్యాసం

మదరాసు, డిశంబరు 14 : సాంఘిక అభివృద్ధి, జీవన ప్రమాణ పెంపకమును పొందించే విషయములో గాంధీగారి అహింసా సాంప్రదాయాలతో స్వాతంత్ర్యం సాధించుకున్న భారత దేశము ప్రధానపాత్ర వహించవలసి వుంటుందని భారతదేశములోని అమెరికారాయబారి చెస్టర్ బౌల్సు ఇవ్వాళ ఆరవ అంతర్జాతీయ సంఘ సేవకుల మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సాంఘిక సేవకు ముఖ్యముగ ఒకటి నిర్దుష్టమైన ఆర్థిక లక్ష్యాలు, ఆ లక్ష్య సాధనకు కృషి రెండు ఆశియాలో ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించే రీతిని ఆర్థిక లక్ష్యాన్ని చేరుట మూడు బడుగు దేశాలు తమంతట తాము అభివృద్ధి అవ్వాలనే గాఢవాంఛ వుండుట అవసరం అని కూడ అమెరికా రాయబారి అన్నారు.

వారింకా ఇల్లా చెప్పారు: ఆహారోత్పత్తిని అధికం చేయుట ముందు చాలా అవసరం. ఇది యిండియాకు మరీ ముఖ్యం. ఇండియాలో ఆహారము పుష్కలముగ వుండేటట్లు చూస్తూ కొరత ఏర్పడకుండా జాగ్రత్త వహించుట చాల అవసరం. కొద్దిపాటి సహాయం ఇస్తే 1956 కల్లా ఈ లక్ష్యమును సాధించవచ్చును. కళకత్తా, బొంబాయి, మదరాసులాంటి ప్రధాన నగరాలను పారిశ్రామికముగ అభివృద్ధి చేయవలసివున్నా భవిష్యత్కార్యక్రమం తయారు చేయునప్పుడు సాధ్యమైనంతవరకు పరిశ్రమలను, అందులో వాడకం వస్తువుల పరిశ్రమలను వికేంద్రీకరించుటకు యత్నించాలి. ఆశియాలో తెనిన్, సన్ యత్ సేన్, గాంధీజీ, గాంధీజీ సాగించిన మూడు విప్లవాలవల్ల సైతిన్యము అతిత్వరగా ఏర్పడింది. వచ్చే పదేళ్లలో అభివృద్ధికావలసిన దేశాలలో పెద్ద మార్పులు రాగలవు. అయితే ఈ మార్పులు హింసాపద్ధతుల ద్వారా వటం మంచిదో అహింసాపద్ధతుల ద్వారా రావటం మంచిదో ఆలోచించాల్సివుంది. ప్రజాస్వామ్య, సహకార శాంతిమార్గాలద్వారా అభివృద్ధి సాధ్యంకాదనే వర్గము వుంది. ఇది వాదాన్నీ, ఈ అభిప్రాయాన్ని తప్పు అని రుజువు చేయవలసి భారం ప్రజాస్వామ్య మార్గాలలో గాంధీ విశ్వాసం వున్న మన అందిరిపైన వుంది. ఇది మనం ఆశియా దేశ గ్రామాలను పట్టణాల్లోని చేరలను అభివృద్ధి చేసి చూపినగాని సాధ్యం కాదు. ఇంతవరకు ఏకాకిగ పనిచేస్తున్న భారత సంఘ సేవకులు ప్రపంచ ఉద్యమంలో భాగస్వాములుగ అనుకొని -సైద్ధాంతికులతో ఈ కార్యక్రమం వెరవేరే అవకాశాలు లభించినది. గాంధీజీ దాంతాల సాంప్రదాయంలో వచ్చిన భారత దేశము రానున్న కాలములో ప్రముఖమయిన పాత్రవహించవలసి వుంటుంది. నేను ఇక్కడ కొన్ని నెలలుగ వుంటూ అనేకమందితో చర్చించినవాడినికనుక నా అభిప్రాయాలను తెలియజేయ దలిచాను. ముందు ఆహార ప్రమాణమును ఎక్కువ చేయవలసివుంది. ఇండియాలో సామాన్యుడు సగటున రోజుకు 1800 కేలరీల శక్తిగల తిండిమీద బ్రతుకుతున్నాడు. ఇది బలహీనమని చెప్పవలసివుంది. ఈనాడు ఇండియా ఆహారమును ప్రతిని కావలసిన దానిలో 10% వరకు దిగుమతి చేసుకోవలసి వస్తోంది. ఇందు నిమిత్తం ఇండియా పాలీనా 250 కోట్లు ఖర్చుపెట్టవలసి వస్తోంది. ఈ అవసరం లేకపోతే ఈ డబ్బును రైలుమార్గములు, పరిశ్రమల అభివృద్ధికి మరల్చుటకు సావకాశం వుంటుంది భారతదేశముపంచవర్షప్రణాళిక ద్వారా ఆహారలోటును పరిపుచ్చుటకు యత్నిస్తున్నది ఈనాడు 108 నదిలోయ ప్రాజక్టుల నిర్మాణం జరుగుతోంది. అందులో మూడు అమెరికాలోని ఏప్రాజక్టులతో పోల్చినా పెద్దవి. వ్యవసాయము, విద్య, ప్రజారోగ్యశాస్త్ర పరిశోధనా ఫలితముల ప్రచారము సమాజవికాస కేంద్రాలద్వారా జరుగుతున్నది. రెండుమూడురోజుల క్రితమే మధ్యప్రదేశ్ లోని ఒక గ్రామంలోపరిపంట భూములను చూచాను. రెండేళ్లక్రితము 1600 పౌనులు పండే ఈ భూములో ఈనాడు మూడురెట్లు పండుతోంది. దీనికి రసాయనిక ఎరువులు, మేలు రకము విత్తనముల సప్లయి ముఖ్యకారణము.

పరిశ్రమలను అభివృద్ధిచేసుకొనుటకు ఇండియా తనకు కావలసిన ఆహారమును, ప్రతిని పండించుకొనుట అవసరము. ఆహారోత్పత్తిని పెంపొందించటంకూడ చాల అవసరం. ఇకముందు ఆహారలోట్లు సంభవించకుండా జాగ్రత్తపడవలసివుంది. కొద్దిపాటి సహాయంవుంటే 1956 కల్లా ఇండియా దిన్ని సాధించుకుంటుంది.

ఆహారసమస్య ముఖ్యమైనా ఆశియా ప్రజలు వ్యక్తిపురోభివృద్ధినికూడా వాంఛిస్తున్నారు. కనుక అనిమయంలో కూడ వారికి అభివృద్ధికి సౌకర్యాలు కలుగచేయాలి

ఆహారోత్పత్తి పెరిగినకొద్దీ. మలేరియా లాంటి వ్యాధులు అదుపులోకి వచ్చిన కొద్దీ, కొద్దిమార్పులు ఏర్పడిన కొద్దీ గ్రామస్థులు అభివృద్ధి అవుతుంది. ఆశియా దేశములపంచవర్షప్రణాళిక ద్వారా ఆహారలోటును పరిపుచ్చుటకు యత్నిస్తున్నది ఈనాడు 108 నదిలోయ ప్రాజక్టుల నిర్మాణం జరుగుతోంది. అందులో మూడు అమెరికాలోని ఏప్రాజక్టులతో పోల్చినా పెద్దవి. వ్యవసాయము, విద్య, ప్రజారోగ్యశాస్త్ర పరిశోధనా ఫలితముల ప్రచారము సమాజవికాస కేంద్రాలద్వారా జరుగుతున్నది. రెండుమూడురోజుల క్రితమే మధ్యప్రదేశ్ లోని ఒక గ్రామంలోపరిపంట భూములను చూచాను. రెండేళ్లక్రితము 1600 పౌనులు పండే ఈ భూములో ఈనాడు మూడురెట్లు పండుతోంది. దీనికి రసాయనిక ఎరువులు, మేలు రకము విత్తనముల సప్లయి ముఖ్యకారణము.

పరిశ్రమలను అభివృద్ధిచేసుకొనుటకు ఇండియా తనకు కావలసిన ఆహారమును, ప్రతిని పండించుకొనుట అవసరము. ఆహారోత్పత్తిని పెంపొందించటంకూడ చాల అవసరం. ఇకముందు ఆహారలోట్లు సంభవించకుండా జాగ్రత్తపడవలసివుంది. కొద్దిపాటి సహాయంవుంటే 1956 కల్లా ఇండియా దిన్ని సాధించుకుంటుంది.

ఆహారసమస్య ముఖ్యమైనా ఆశియా ప్రజలు వ్యక్తిపురోభివృద్ధినికూడా వాంఛిస్తున్నారు. కనుక అనిమయంలో కూడ వారికి అభివృద్ధికి సౌకర్యాలు కలుగచేయాలి

ఆహారోత్పత్తి పెరిగినకొద్దీ. మలేరియా లాంటి వ్యాధులు అదుపులోకి వచ్చిన కొద్దీ, కొద్దిమార్పులు ఏర్పడిన కొద్దీ గ్రామస్థులు అభివృద్ధి అవుతుంది. ఆశియా దేశ గ్రామాలను పట్టణాల్లోని చేరలను అభివృద్ధిచేసి చూపినగాని సాధ్యం కాదు. ఇంతవరకు ఏకాకిగ పనిచేస్తున్న భారత సంఘ సేవకులు ప్రపంచ ఉద్యమంలో భాగస్వాములుగ అనుకొని -సైద్ధాంతికులతో ఈ కార్యక్రమం వెరవేరే అవకాశాలు లభించినది. గాంధీజీ దాంతాల సాంప్రదాయంలో వచ్చిన భారత దేశము రానున్న కాలములో ప్రముఖమయిన పాత్రవహించవలసి వుంటుంది. నేను ఇక్కడ కొన్ని నెలలుగ వుంటూ అనేకమందితో చర్చించినవాడినికనుక నా అభిప్రాయాలను తెలియజేయ దలిచాను. ముందు ఆహార ప్రమాణమును ఎక్కువ చేయవలసివుంది. ఇండియాలో సామాన్యుడు సగటున రోజుకు 1800 కేలరీల శక్తిగల తిండిమీద బ్రతుకుతున్నాడు. ఇది బలహీనమని చెప్పవలసివుంది. ఈనాడు ఇండియా ఆహారమును ప్రతిని కావలసిన దానిలో 10% వరకు దిగుమతి చేసుకోవలసి వస్తోంది. ఇందు నిమిత్తం ఇండియా పాలీనా 250 కోట్లు ఖర్చుపెట్టవలసి వస్తోంది. ఈ అవసరం లేకపోతే ఈ డబ్బును రైలుమార్గములు, పరిశ్రమల అభివృద్ధికి మరల్చుటకు సావకాశం వుంటుంది భారతదేశము

రాష్ట్రవార్తలు

నాగాయలంక

ఫిర్కా కాంగ్రెసు సేవకుల సమావేశం నవంబరు 30 వ తేదీ శ్రీ కాశీ బాగుని పూర్ణమల్లి కాట్రునుడుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ వేమూలపూర్ణయ్యగారు మాట్లాడుతూ గత ఎన్నికలలోని ముఖాతత్వాలవల్ల, కమ్యూనిస్టుల దుష్ప్రచారంవల్ల కాంగ్రెసు విజయం పొందిందేకపోయినందనీ ఇకనైనా సేవకులు ఉత్సాహంతో పనిచెయ్యాలనీ అన్నారు. తరువాత ఏలేశ్వరపు కృష్ణమూర్తి, వెంకటకృష్ణరావు, వెంకట సుబ్బారావుగారలు మాట్లాడారు. అనంతరం ఫిర్కా కమిటీకి ఈ దినవు కార్యవర్గం ఎన్నుకున్నారు. శ్రీ పనకాలేణుగోపాలస్వామి (అధ్యక్షులు) ఎం. వెంకటేశ్వరరావు (కార్యదర్శి) వీరు కాక మరో 17 మంది సభ్యులు. పిదప ఏటేటా మొగసుండిహంసలదీవి వరకూ పడవ ద్రవు కట్టను వేయాలనీ, బంజరు భూములు పేదలకు ప్రభుత్వం పుచితంగా యివ్వాలనీ, పంటసప్తమయిన గ్రామాలను లేమినుండి మినహాయించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాజమండ్రి

ఆంధ్రగాన కళాపరిషత్తువారిఆహ్వానంపై శ్రీమాన్ నింజమూరి శ్రీనివాసాచారిగారు నవంబరు 27వ తేదీన పుల్లాటు వాయించారు. శ్రీ ఆర్. వెంకటరత్నంగారు మృదంగం వాయించారు.

స్థానిక హితకారిణీ సమాజంవారు శ్రీ దంగేటి జానారాయణస్వామిగారి అధ్యక్షతన సమావేశమై పురపాలక పరిపూర్ణాధ్యక్షులు శ్రీ ఎ. వి. నాగేశ్వరరావుగారికి యితర సభ్యులకు విందు చేశారు.

శ్రీ మందవల్లి అరవిందం గారు తమకూతురి వివాహ సందర్భంలో మిత్రులకు, పురప్రముఖులకు 27వ తేదీన విందు చేశారు.

ఏలూరు

ఇక్కడ 15వ తేదీన కొందరు యువకుల శ్రీ మెంటపర్తి కూటేశ్వరావు (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతన సమావేశమై ఒక యువజనసంఘాన్ని స్థాపించుటకు తీర్మానించి యీ క్రిందివారితో ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు. షేక్ మహమ్మదు (అధ్యక్షులు) గుండ్రెడ్డి రంగారావు (కార్యదర్శి) మహమ్మదు సుబేదారు (సంయుక్త కార్యదర్శి) అబ్దుల్ జహీద్ (కోశాధికారి) వీరు కాక మరో 8 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు

పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ మాన్ కె. సుబ్బారెడ్డిగారిని జిల్లా వెనుకబడినజాతుల సంఘాధ్యక్షులు శ్రీమాన్ జాగయ్యగారు బుచ్చిరెడ్డిపాలెంలో ఈనెల 4వ తేదీన సన్మానించారు శ్రీపుత్తేటిసుబ్రహ్మణ్యాచార్యులుగారు స్వాగతప్రసంగం చదివారు. శ్రీసుబ్బరామయ్య వరపారెడ్డి, మహబూబ్ ఖాన్ సాహెబ్, నాగేశ్వరరావు, పి. రామకృష్ణయ్యగారలు వారిని అభినందించుతూ వెనుకబడ్డ జాతుల అభివృద్ధికి కృషి చేయవలసిందిగా కోరారు. అనంతరం సుబ్బారెడ్డిగారు పుచితరీతిని సమాధానమిచ్చారు. శ్రీపి. చెంచురామయ్యగారు వీణ వాయించారు.

పెద్దాపురం

పెద్దాపురం రేంజి ఉపాధ్యాయసంఘం కార్యవర్గ సమావేశం నవంబరు 30 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా పోర్టు సభ్యులు శ్రీపంతం దొరయ్యగారి అధ్యక్షతన కిర్లంపూడి బాలుర పాఠశాలా భవనంలో జరిగింది. డిసెంబరు నెలాఖరులో పెద్దాపురంలో జరుగనున్న ఉపాధ్యాయ సమావేశానికి వచ్చేవారికి భోజనాది సదుపాయాలు కలిపించడానికి శ్రీ దొరయ్యగారు వాగ్దానంచేశారు. ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎడ సత్యనారాయణగారు కూడా సమావేశానికి తమకు వీలయిన సహాయం చేయగలమన్నారు. వారిద్దరికీ పెద్దాపురం రేంజి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు తమకృతజ్ఞత తెలియచేశారు.

చిలకలూరిపేట

ఇక్కడికి నాలుగుమైళ్ల దూరంలో వున్న పోతవరంగ్రామంలో దొంగసారా తయారు చేయబడుతున్నట్లు తెలిసి చిలకలూరిపేట సబ్ ఇన్స్పెక్టరు శ్రీ కొజ కృష్ణప్రసాదుగారు తమ సిబ్బందితో ఆ గ్రామం వెళ్లి షేక్ అబ్దుల్, షేక్ పయ్యదు అనువారలను సారాపూట, కొన్ని గాలన్ల సారాతో సహా పట్టుకున్నారు. ఆజట్టులో మిగిలినవారు పారిపోయినారు. వారికొరకు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలి

ఈతాలూకా హరిజన, క్రైస్తవ సమావేశం శ్రీ విజయరాజకుమార్ గారి అధ్యక్షతన డిసెంబరు 1 వ తేదీన జరిగింది శ్రీ అత్తోట రత్నంగారు సభను ప్రారంభిస్తూ రైతులు కూలీలకు హెచ్చురేట్లు యివ్వాలని, పనులులేని రోజులలో కూలీలకుపనులు ప్రభుత్వం కల్పించాలనీ అన్నారు. అనంతరం శ్రీ ప్రకాశం గారు మాట్లాడుతూ రాజాజీప్రభుత్వం కొంత మంచిపనులు చేస్తున్నప్పటికీ వ్యవసాయకూలీల పరిస్థితి మారలేదనీవారిఎడకూడా తగుశ్రద్ధ చూపాలనీ అన్నారు అధ్యక్షులు ప్రసంగిస్తూ హరిజనహాస్టళ్లు సక్రమంగా నిర్వహించబడాలనీ, స్వార్థపరుల చేతిలో వుంచరాదనీ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రేయోరాజ్యస్థాపనలో విశ్వవిద్యాలయాల కర్తవ్యం

అలహాబాదు పట్టప్రదానోత్సవ సభలో ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణ ఉద్బోధ

అలహాబాదు, డిసెంబరు 13 "భారత విశ్వవిద్యాలయాలు తమ యువతీయువకులకు క్రమశిక్షణము, ధైర్యము అలవరచాలి వారి శారీరక, మానసిక శక్తులనుబాగా అభివృద్ధిచేయాలి అప్పుడు మనమందరము కలసి మనలను యెదుర్కొంటున్న ఉపద్రవాలను నిరోధించగలుగుతాము" అని భారతరిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ భారత విశ్వవిద్యాలయాలను కోరారు.

అలహాబాదు విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసంచేస్తూ ఉపాధ్యక్షులు ఇంకా ఇలా అన్నారు: 'తమ సిద్ధాంతాలను నిలబెట్టుకోడానికి కృషిచేయ వలదని వారిని మన విశ్వవిద్యాలయాలు తయారుచేస్తే, తిమ్మురూచి నవ్వుతారనే భయం లేనివారిని మన విశ్వవిద్యాలయాలు తయారుచేస్తే క్రమశిక్షణతో కూడిన ధైర్యం వారికి వున్నట్లయితే వారివిద్య సార్థకమవుతుంది. ధైర్యము, ఆత్మగౌరవమునప్పటికీ ఈ ధైర్యము క్రమశిక్షణతో కూడినదైతే సాంఘికమవుతుంది. భయము, భీరుత్వము సుపరిపాలనకున్నూ, చక్కని సాంఘిక వ్యవస్థకున్నూ గొడ్డలిపెట్టు. మన విశ్వవిద్యాలయాల్లో యువతీయువకులు పొందే జ్ఞానికాసుధివమువారి దృష్టినివిశాలం చేసేదిగాను వారిని సంఘానికి ప్రయోజనకారులయ్యేటట్లు చేసేదిగాను వుండాలి. విజ్ఞాన అవధులను విస్తరించడమూ, మానవుల ఉన్నతి ఆధ్యాత్మిక, వైజ్ఞానికావసరములను పూరించడము వారి ఆశయము కాని కొన్ని సంవత్సరాలుగా మన విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్న విధము విశేషమయిన అసంతృప్తి కలిగించింది. మన యువతీ యువకులు సమాజంగా వున్న జ్ఞానంతగ్గిందని నేను భావించను పుళిక్షితులకు యిదివరకు కంటె గిరాకీ తగ్గిందనిగూడా నేను తలచను. మనము శ్రేయోరాజ్యమును నిర్మించ ప్రయత్నిస్తున్నాము. అధిక ఆహారోత్పత్తికి మనం పథకాలు వేస్తున్నాము. మానవుని శ్రేయానికిగాను మన సమాజసంపత్తిని వృద్ధిచేయ ప్రయత్నిస్తున్నాము. వ్యాధులు కుదర్చడానికి, వ్యాధులను వారించడానికి మనంకృషి చేస్తున్నాము ఈ మహాప్రయత్నమునకు కావలసిన యువకులను సమయిచేసే కర్తవ్యము విశ్వవిద్యాలయాలపై వున్నది మన విశ్వవిద్యాలయాలు విజ్ఞాన సంపన్నులను, శీలసంపన్నులను సప్లయిచేయ జాలక పోయినయెడల, దానికి కారణాలు నుస్పష్టమే. మూడు నాలుగు సంవత్సరాల క్రిందట. ఈ వ్యవహారమును విచారించే అవకాశం మాకుకలిగింది. మన విశ్వవిద్యాలయ విద్యలో కొన్ని ముఖ్యలోపాలను మేము ప్రజల దృష్టికి తీసుకొనివచ్చాము. విశ్వవిద్యాలయ కోర్సులలోని లోపాలనుగూర్చి సెకండరీ దశలో ప్రయోజనకరమైన సాంకేతిక విద్యను, వృత్తివిద్యను చేర్చే పాఠశాలలు లేకపోవడాన్ని గూర్చి సెకండరీ కోర్సులను మార్చాల్సిన అవశ్యకతనుగూర్చి తగిన ద్రవ్యసంపత్తిలేకుండా కొత్త కళాశాలలను, కొత్త విశ్వవిద్యాలయాలను స్థాపించడం గూర్చి విశ్వవిద్యాలయోపాధ్యాయుల స్వల్ప వేతనములు, అసంపూర్తికరమైన పరిస్థితులను గూర్చి మేము ప్రస్తావించివున్నాము. బాహుళ్యమైన ఉత్పత్తి పరిశ్రమలలో ప్రయోజనకరంగా వుండవచ్చు. విద్యావిషయమున యిది మహాసర్వదాయకము. విశ్వవిద్యాలయము పరీక్షలను తయారుచేసే సంస్థగా వుండగూడదు. విశ్వవిద్యాలయోపాధ్యాయులు కేవలము, ఉపన్యాసకులుగాను, పరీక్షకులుగాను మాత్రం వుండకూడదు. వారు విజ్ఞాన ధనులుగా వుండాలి. వివరమైన బోధకంటె ఆదర్శప్రాయమైన తమ ప్రవర్తనవల్లవారు విద్యార్థులకు యెక్కువ ప్రయోజనకారులుగా వుండవచ్చును."

భారత విజ్ఞానపు ఆధ్యాత్మిక పునాదులు

ఉపాధ్యక్షులు తమ ఉపన్యాసంలో యింకా ఇలా అన్నారు. భారతదేశము, అనాదినుండి ధనమునకు పేరుప్రతిష్ఠలకు ప్రాముఖ్యం యివ్వలేదు. సేవ, కష్టసహిష్ణుత, త్యాగము భారతదేశ పరమళియాలై వుండెను. ధర్మనిరతులు, సంఘ శ్రేయోభిలాషులు భారతదేశజాయకులుగా వున్నంతవరకు భారతదేశ భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది సాంఘిక సంప్రదాయాలు కంటె ఆధ్యాత్మిక బాధ్యతలు యెక్కువ ముఖ్యమైనవి. మన సంస్కృతి ఆధ్యాత్మికమైనది. మొహన్-జో-దారో కాలంనుంచి యిప్పటివరకు మనం అభివృద్ధి కెందుతూనే వున్నాము. విజ్ఞానిక వాహిని విచ్ఛిన్నంకాకుండా చూచుకుంటూ మనం శీఘ్రంగా అభివృద్ధి అయినాము. కొన్ని మూలసిద్ధాంతములను మనం అవలంబిస్తూ కాలానుగుణంగా, పరిస్థితులను అనుగుణంగా వాటిని మార్చుకొంటున్నారు' ఈ రోజు మనం జీవించగలిగివుండడానికి యిదే కారణము."

పశ్చిమ గోదావరిజిల్లా గ్రామాభివృద్ధి

వివిధతాలూకాలలోజరిగినకృషి

ఏలూరు, డిసెంబరు 13: పైసంఘ సమావేశం నిన్న శ్రీ ప్రకాశరావు నాయుడుగారి అధ్యక్షతను జంగారెడ్డిగూడెంలో జరిగింది. ప్రథమంలో పి. బాలకృష్ణగారు దెందులూరు, ధర్మాజీగూడెం, కామవరపుకోట, ఫిర్కాలలో జరిగిన కృషిని వివరించారు. తరువాత శ్రీ భిమిడిపాటి కృష్ణమూర్తిగారు జంగారెడ్డిగూడెం, పోలవరం ఫిర్కాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమం వివరించారు. శ్రీ రంగాచార్యులుగారు ప్రసంగిస్తూ ఫిర్కాలలో రహదారులు భావులు, మొదలైనవాటికి సంబంధించిన పనులలో చాలా ఆలస్యం జరుగుతోందనీ అధికారులే విషయంలో తగు శ్రద్ధ వహించాలనీ అన్నారు తరువాత కోయగ్రామాలలో జరిగిన అభివృద్ధిని గురించి వివరిస్తూ కోయప్రజల ఉపయోగార్థం సహకార సంఘంవారు నాలుగు గ్రామాలలో కేంద్రాలను స్థాపించి జీవితావసర వస్తువులను చరిత్రైన ధరలకు సరఫరాచేస్తూ, వారు పండించిన వాటినికొని సక్రమమైన ధర యిచ్చారనీ అన్నారు. ఇప్పటికి సుమారు రు 21374 ల సరకులు అట్టి బరు మాసంలోను, రు 20843 ల విలువగల సరకులు నవంబరు మాసంలోను కోయలకు సరఫరా చేశారని. అర్చయ్యపాలెం, ఫినిరాయుడు గూడెం, గ్రామాలలో సహకార పరపతి సంఘాలు అప్పులిస్తున్నారనీ, కోయప్రజలకు కావలసిన వగలు మున్నగునవి సరిహద్దైన ధరలకు మంచిరకం తెప్పించి యిస్తున్నారనీ అన్నారు. అనంతరం శ్రీ ఇందుకూరు సత్యనారాయణరాజుగారి ప్రతిపాదనపై ఎలూరునుండి జంగారెడ్డిగూడెం వరకు టపాను బస్సు మీదుగా చేరవేసే పద్ధతిని యేర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు.

ప. గో. జిల్లా చేనేత సహకార సంఘ ప్రతినిధుల సమావేశం

జిల్లాలోని సహకార సంఘాల పద్దు విలకవున్న చేనేతబట్టల విషయమై చర్చించడానికి నిన్న జిల్లా సంఘాల ప్రతినిధులు నిన్న జిల్లా డిప్యూటి రిజిస్ట్రారు శ్రీమాన్ హెచ్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమయ్యారు. ప్రాంతీయ మార్కెటింగు ఆఫీసరు శ్రీ ఆర్. గజపతి నాయుడుగారు, రాజావీరయ్యగార్లు హాజరయ్యారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ ఒచ్చే క్రిస్మసు, సంక్రాంతి పండుగలవాటికి తమ వద్దనున్న విల్వబట్టలు అమ్ముడు పోయేటట్లుగా ప్రతినిధులంతా కృషి చేయాలని అన్నారు. పిదప ప్రస్తుతం వున్న మార్కెటు ధరకు సూలుకట్ట 1కి రు2లు తగ్గించి సహకార సంఘాలకు సరఫరా చేయాలనీ, ప్రభుత్వం తమ అవసరాలకు చేనేత బట్టలకొనాలనీ కోరుతు తీర్మానించారు. సమావేశం చివరలో చేనేత సంఘ సభ్యులు యితర నూటరు పీవర్లకింద పనిచేయరాదని గజపతి నాయుడుగారు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదుకు రాధాకృష్ణన్ రాక

మూడురోజుల కార్యక్రమం

హైదరాబాదు, డిసెంబరు 18: భారత ఉపరాష్ట్రపతి డాక్టరు యస్. రాధాకృష్ణన్ గారు జనవరి 10 వ తేదీనాడు ఇక్కడికి రానున్నారు ఆయన ఈ ప్రాంతాలలో మూడు రోజులుంటారు. ఆ మరుసటిరోజు - 11 వ తేదీనాడు ఆంధ్ర సారస్వతపరిషత్తు వార్షిక సభలను ప్రారంభించుటకు ఆలంపూరు వెళ్లుతారు. 12 వ తేదీనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రధానసభలో గౌరవ డి లిట్. బిరుదాన్ని పుచ్చుకొంటారు. 13 వ తేదీనాడు తిరిగిఢిల్లీకి వెళ్లిపోతారు. స్వ వి.

ఉపాధ్యక్షులు తమ ఉపన్యాసంలో యింకా ఇలా అన్నారు. భారతదేశము, అనాదినుండి ధనమునకు పేరుప్రతిష్ఠలకు ప్రాముఖ్యం యివ్వలేదు. సేవ, కష్టసహిష్ణుత, త్యాగము భారతదేశ పరమళియాలై వుండెను. ధర్మనిరతులు, సంఘ శ్రేయోభిలాషులు భారతదేశజాయకులుగా వున్నంతవరకు భారతదేశ భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది సాంఘిక సంప్రదాయాలు కంటె ఆధ్యాత్మిక బాధ్యతలు యెక్కువ ముఖ్యమైనవి. మన సంస్కృతి ఆధ్యాత్మికమైనది. మొహన్-జో-దారో కాలంనుంచి యిప్పటివరకు మనం అభివృద్ధి కెందుతూనే వున్నాము. విజ్ఞానిక వాహిని విచ్ఛిన్నంకాకుండాచూచుకుంటూ మనం శీఘ్రంగా అభివృద్ధి అయినాము. కొన్ని మూలసిద్ధాంతములను మనం అవలంబిస్తూ కాలానుగుణంగా, పరిస్థితులను అనుగుణంగా వాటిని మార్చుకొంటున్నారు' ఈ రోజు మనం జీవించగలిగివుండడానికి యిదే కారణము."

ఖోస్లాకమిటీ నిర్ణయం అతి ప్రశంసనీయం

మాజీ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి హర్షం

మద్రాసు, డిసెంబరు 14. కల్లూరి చంద్రమౌళిగారు ఇటుల తెలుపుతున్నారు:-

"ఖోస్లా కమిటీ విశాల దృష్టితో రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయమున గావించిన నిర్ణయం ప్రశంసనీయము. ఏ విషయమును నిర్ణయించ వలెనన్నను, బాధ్యత వహించిన వారిలో అభిప్రాయ భేదములు ఉండవచ్చును. కాని, అది సంకుచిత దృష్టిలో కూడి నవిగ నుండుట ప్రమాదకరము. కృష్ణాలోయలోని ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో భిన్న విభిన్న భావములు వెలువడింపబడినవి. కాని ఖోస్లా కమిటీవారు ఈ భావముల నన్నిటినీ సమగ్ర పరిశీలనమునకు గురినిగావించి తాము స్వతంత్రముగ న్యాయదృష్టితో నిర్ణయములను గావించి నందులకు వారిని ప్రశంసించుచున్నాను. వాటిని అమలు జరుపుటకుగూడా తమ శక్తి సామర్థ్యములను వినియోగించి అచిర కాలములోనే కార్యరూపమునకు వచ్చులాగున కృషిని గావింతురని ఆశించుచున్నాను. ఖోస్లా కమిటి నిర్ణయమును, ఆంధ్రావని అంతియూ, హృదయ పూర్వకముగనే ఆమోదించుచున్నది. ఇది ప్రజా ఉద్యమమునకు ఘనమైన విజయము."

ప్రజా విజయం

అన్న ప్రగడ కామేశ్వరరావుగారు ఇల్లా వ్రాస్తున్నారు. "ఆంధ్రపత్రిక" వారు తెలిపినటుల ఖోస్లా కమిటి సిఫార్సులు ప్రజా విజయమే కృష్ణా పెన్నార కాలవలనని తాపట్టవ పంటలకి మూడేకాళ్లు అన్న మద్రాసు ప్రభుత్వ పక్షపాత వైఖరికి ప్రవీణుల సంఘంవారు గొడ్డలి పెట్టు పెట్టారు. ఇక కాలహరణాస్త్రాన్ని మద్రాసు ప్రభుత్వం ప్రయోగించే ప్రమాదం ఉన్నది. ఇంకా సిద్ధేశ్వరము-పెన్నార అంటూ కమిటీ సిఫార్సులను ఇంకా తిరుగ దోడుతున్నటు కనిపిస్తోంది. రాయలసీమపై ప్రేమ ఒలక బోస్తున్నట్టు మద్రాసు ప్రభుత్వం నటిస్తోంది. దేవుడికి చెయ్యి జూపించి పూజారి కైంకర్యం చేసినటుల రాయలసీమ పేరుచెప్పి తమిళ దేశానికి లాభం చేసుకోవడం మద్రాసు ప్రభుత్వానికి పరిపాటై పోయింది. ఖోస్లా కమిటీ సిఫార్సులు, శీఘ్రంగా అమలు జరిగేట్టా ప్రజలు అప్రమత్తులై ఉండాలి."

టునీషియా ఫ్రాన్సు తగాదా

లాటిన్ అమెరికా తీర్మానానికి రాజకీయ సంఘ ఆమోదం

విశ్వరాజ్యసమితి, డిసెంబరు 12: టునీషియా, ఫ్రాన్సు తగాదా విషయమై లాటిన్ అమెరికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయ సంఘం నేడు ఆమోదించింది. ఈ విషయమై అరబ్బు, ఆసియా రాజ్యాల కూటమి ప్రతిపాదించినతీర్మానాన్ని తిరస్కరించింది.

టునీషియాకు స్వయం పరిపాలన లభించేటట్లు చేయడానికి, ఉభయ రాజ్యాలూ 'అవసరంగా' సంప్రతింపులు సాగించాలన్నది ఆమోదించబడ్డ తీర్మానంలోని ముఖ్యాంశం ఈ తీర్మానం ఈ సంప్రతింపులలో సమితి కమీషాధ్యక్షత పెట్టలేదు. ఈ తీర్మానానికిఅనుకూలంగా 45గురూ, ప్రతికూలంగా ముగ్గురూ ఓటు చేశారు. 10 మంది తటస్థంగా వున్నారు. అరబ్బీ ఆసియా రాజ్యకూటమి తీర్మానానికి ప్రతికూలంగా 27 గురూ, అనుకూలంగా 24 గురూ ఓటు చేశారు. 7 గురుతటస్థంగా వున్నారు.

ఆమోదించబడ్డ తీర్మానం ఇకపాధారణ సభలో చర్చింప బడుతుంది.

ఇండోచైనా

పారిస్, డిసెంబరు 18: టాంకింగ్ డెల్టాలో జాపాను ముట్టడిస్తున్న వియత్మిన్ సైన్యాలలో అధికభాగం ఆగ్నేయదిశగా తిరోగమించినట్లు తెలుస్తున్నది. అయితే యిది తిరిగి సైన్యాలను కూర్చుకొని మళ్ళీ ఎత్తి రావడానికి ఉపక్రమణిక మాత్రమేఅని అంటున్నారు. సాపారి పరిసర ప్రాంతం ప్రస్తుతం ప్రశాంతంగా నేవుంది.

సైగాన్‌కు పశ్చిమోత్తరంగా 180 కిలోమీటర్ల దూరంలో వున్న బిన్ కాయ్‌వద్ద వియత్మిన్ పిట్నాం సైన్యాలకు సంఘర్షణ జరిగి 60 మంది వియత్మిన్లు నిహతులైనట్లు తెలుస్తున్నది. వియత్మిన్ ప్రాంతాలనుంచి ఈ 6 నెలల్లో 100,000 మంది జనం తమ ప్రాంతాలకు వలస వచ్చినట్లు వీయెట్నాం అధికారులు ప్రకటించారు. ఇదేకాలంలో మొత్తం 8933 మంది యుద్ధఖైదీలను తాము విడుదల చేసినట్లు కూడా వారు చెల్లడిచేశారు

తుపాను బాధితులకు సహాయం

తంజావూరు, డిసెంబరు 12: తుపాను బాధితులకు తలా ఒక 30 రూపాయల వరకు నగదుగాని కలపవగైరా గృహనిర్మాణ పరికరాలుగాని పాత్రతనుబట్టి మంజూరు చేయవలసిందిగా తంజావూరు కలెక్టరు ఆయా తాలూకాలలోను తహసీల్దార్లకు ఉత్తర్వు చేశాడు. మద్రాసు భారతీయ మహిళా సమాజం వారు తుపాను బాధితుల సహాయార్థం 84 పెట్టెల పాలపొడి కొంతిధనం పంపించారు.

అసెంబ్లీ, కౌన్సిల్, ప్రజాసభ తొలి ఎన్నికల జాబితా ప్రకటన

సవరించి ఖరారు చేయడానికి ప్రభుత్వ చర్య

మద్రాసు, డిసెం 15. పెద్దమున్సిపాలిటీలు, నీటిపారుదల, లేదా హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు నిర్మాణంలోఉన్న ప్రాంతాలు, జిల్లాలలోనూ, మద్రాసునగరపు చుట్టుపట్ల ప్రాంతాలలోను నిర్మితఅసెంబ్లీ నియోజకవర్గాలు-వీటికి సంబంధించిన, మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీ. మన రాష్ట్రంలోని ప్రజాప్రతినిధుల పథల నియోజకవర్గాల తొలిఎన్నికల పట్టీలు ప్రకటించబడుతున్నవి. ఈ ప్రాంతాల్లో సవరణ తొలిజాబితాల తయారీ కోసం ఇంటింటి సేకరణ నిర్వహింపబడింది. మద్రాసునగరపు తొలిఎన్నికల పట్టీలు, అందుకు సంబంధించిన ప్రత్యేక ప్రకటన వెలువడడంతోనే, ప్రకటించబడుతవి. చట్టాన్నానుసరించి ఎన్నికల రిజిస్టరింగ్ ఆఫీసర్ల ఆఫీసుల్లో అంటె నియోజకవర్గంలోని, పూర్తి లేక అధిక ప్రాంతంపై అజమాయిషీలోఉన్న తహసీల్దార్ లేక డిప్యూటీ తహసీల్దార్ ఆఫీసుల్లో ప్రకటన ప్రకటింపబడుతుంది. స్థానిక యూనిట్లకు ప్రత్యేకంగా, అంటె ప్రతి గ్రామానికి, మైనరు పంచాయతీకి, ఇతర ప్రాంతాల్లోని ప్రతిపట్టణానికి లేదా ఖండానికి ఎన్నికల జాబితాలు తయారుచేయబడినవి. ప్రతి స్థానిక యూనిట్టుకు చెందిన జాబితాలు ఆ యూనిట్టులోని ఒక పబ్లిక్ బిల్డింగ్‌కు తగిలించబడుతవి రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీసు, పోలీసుస్టేషన్, ఆ స్థానిక యూనిట్టుపై అజమాయిషీ ఉన్న స్థానికి అధికారసంస్థ (అలాంటి సంస్థ ఉంటె) యొక్క ఆఫీసు, వీటిలోనూ ప్రకటింపబడుతవి

2. ఇదివరకు జాబితాల్లో పేర్లు చేర్చబడని అర్హులైనవారు తమ అర్హతలను తెల్పుకొనేందుకు, జాబితాలోని ఏ వ్యక్తియొక్క పేరుగురించిగాని, లేక జాబితాలోని ఏ అంశాలగురించిగాని ఏ రంగగురించిగాని అభ్యంతరాలు సూచించడానికి ఈ ఎన్నికల జాబితాలు ఇప్పుడు ప్రకటింపబడుతున్నవి. 1952 మార్చి 1 వ తేదీన 21 సిళ్ళకు తక్కువ వయస్సులేనివారు (అడ, మగ ఎవరైనా సరే) 1951 క్యాలెండరు సంవత్సరంలో 100 రోజులకు తక్కువ కాకుండా ఆ స్థానిక ప్రాంతంలో నివసించి లేదా ఒక నివాసగృహాన్ని స్వంతంగా పొందియుండి లేక స్వాధీనంలో ఉంచుకొనియుండిఉంటే ఎన్నికల జాబితాల్లో పేర్లు చేర్పించుకోటానికి అర్హులవుతారు. భారతీయపౌరులు కానట్టివారు మతి సరిగాలేనివారు, తగిన కోర్టుచే అట్టి విధంగా ప్రకటింపబడినవారు, ఎన్నికల సందర్భంలో ఎట్టి అవినీతి లేక కాసవ విరుద్ధ చర్యలవల్లనైనా ఓటింగు అర్హత తొలగింపబడినవారు ఓటర్ల రిజిస్టరు కాబడుటకు అర్హులు కారు.

3. అభ్యంతరాలు, రిజిస్ట్రేషన్ దరఖాస్తులు అచ్చుఫారంలో దాఖలు చేయబడాలి. ఈ ఫారాలను ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల నుంచి గ్రామోద్యోగులనుండి, ఫిర్కా రెవిన్యూఇన్‌స్పెక్టర్ నుండి మేజరు పంచాయతీల, కంటొన్మెంట్ బోర్డుల 'టౌన్సిప్పు'ల ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ల నుండి మ్యునిసిపాలిటీల కమీషనర్ల నుండి ఉచితంగా పొందవచ్చు. ఎన్నికల జాబితాలో పేరు చేర్పించుకోడానికి 6వ ఫారాన్ని ఉపయోగించాలి. అభ్యంతరాలకు 8వ ఫారాన్ని పేర్లు చేర్పించదలచుకొనేవారు. అభ్యంతరాలు తెల్పేవారు తమ తమ ఫారాల్లోని ఖాళీలన్నిటినీ పూర్తిచేయాలి అభ్యంతరాలు, రిజిస్ట్రేషన్ దరఖాస్తులు, సంబంధించిన సవరణ అధికారికి 'ఎడ్రస్' చేయాలి. ఆ అధికారికి లేదా ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరకు లేదా పైన పేర్కొన్న ఆఫీసర్లకు ఇవ్వవచ్చు. లేదా పోస్టులో పంపవచ్చు. జిల్లాల్లో రెవిన్యూడివిజనల్ ఆఫీసరు సవరణాధికారి. రిజిస్ట్రేషన్‌కు కోరే ప్రకటనను దరఖాస్తుదారు సంతకం చేయాలి లేదా అతను లిఖితపూర్వకంగా అధికారమిచ్చిన అతని ఏజంటైనా సంతకం చేయాలి. పోస్టులో పంపితే తప్ప లేకపోతే ఆ దరఖాస్తును దరఖాస్తుదారు లేదా అతని ఏజంటు స్వయంగా ఇవ్వాలి ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరు ఆఫీసులో ప్రాథమిక ఎన్నికలజాబితా ప్రకటించబడిన తర్వాత 21 రోజులల్లోపల అభ్యంతరాలు, దరఖాస్తులపై చెప్పిన ఆఫీసర్లకు చేరాలి ఆఖరు రోజు ఆదివారమైతే లేక శెలవు రోజు అయితే, తర్వాత పనిరోజు అభ్యంతరాలను, దరఖాస్తులను దాఖలు చేయటానికి ఆఖరిరోజుగా భావింపబడుతుంది అభ్యంతరం లేదా దరఖాస్తు పంపబడే సవరణాధికారికి మరియు ఇతర అధికారులకు చెందిన వివరాలు ప్రాథమిక జాబితాతోపాటు ప్రకటింపబడే నోటీసులో నిర్దేశింపబడుతవి. నిర్దేశింపబడిన తేదీ తరువాత అందజేయబడే అభ్యంతరాలు, దరఖాస్తులు త్రోసి పుచ్చబడుతవి. అభ్యంతరం తెలిపే వ్యక్తి ఎన్నికల రిజిస్ట్రేషన్ ప్రాంతంలో ఓటరుగా వుండితీరాలి. ఒక స్థానిక యూనిట్టునుంచి మరొక యూనిట్టు జాబితాకు తనపేరు మార్చించదలచుకున్నవ్యక్తి మొదటి జాబితాలో ఉన్న తన పేరును అమ్యుఫారం (8వ ఫారం) సూచించాలి రెండవ జాబితాలో తనపేరు చేర్పించేందుకుగాను ప్రత్యేక దరఖాస్తును (6వ ఫారం) దాఖలు చేయాలి. 8వ ఫారంలోని ప్రకటనలో మొదటి జాబితాలోంచి తన పేరును తొలగించవలసిందిగా దాఖలు చేసుకున్నట్టు ఖచ్చితంగా తెల్పాలి రెండవ జాబితాలో పేరు చేర్పించుకోటానికిగాను దరఖాస్తును దాఖలు చేయటంవల్ల, పేరు తొలగింపును కోరుతున్నట్టు 8వ ఫారంలో ఖచ్చితంగా తెల్పాలి

జాబితాలోని అంశాలగురించిన సవరణ విషయంలో అంటె తండ్రిలేక భర్త పేర్ల గురించిన తప్పు సమాచారం, అక్షరాల తప్పు, అచ్చు తప్పు, ఇతర వ్రాత తప్పులు, వీటి సవరణ విషయంలో ఉత్తరంద్వారా ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసరుకు తెల్పితేచాలు.

4. సవరణాధికార్లు నిర్ణీతమైన ప్రకారం విచారణలు జరుపుతారు. ప్రతి సవరణాధికారి ప్రతి మ్యునిసిపాలిటీలోను, తాలూకా సబ్-తాలూకా ప్రధాన కార్యాలయాల్లోనూ, వీలైన ఇతర కేంద్రాల్లోనూ విచారణ జరుపుతారు. ఆయా సందర్భాలబట్టి గ్రామోద్యోగుల సమక్షంలో లేదా స్థానిక సంస్థల పన్ను వసూలు సిబ్బంది సమక్షంలో ప్రతి దరఖాస్తు అభ్యంతరం గురించి, సవరణాధికారి పూర్తి విచారణను జరుపుతాడు. దరఖాస్తుదార్లు, అభ్యంతరదార్లు తమ సాక్ష్యంతో హాజరవాలి.

5. దరఖాస్తులపై, అభ్యంతరాలపై సవరణాధికార్లు చేసే తీర్పులకనుగుణంగా సవరణల ఆఖరి జాబితాలు తయారు చేయబడి, ఎన్నికల జాబితాలు ఆఖరి సారి ప్రచురింపబడుతై అట్టి ప్రచురణ అనంతరం, సవరింపబడిన జాబితాలు వెంటనే అమలులోకి వస్తయి.

6. ఆఖరి జాబితాలు పూర్తిగాను, నిర్దుష్టంగాను తయారు కావటానికి వీలుగా, పేర్లు చేర్చుకోవలసినవారు (అర్హులు) జాబితాల్లో పేర్లను చేర్పించుకోటానికి సకాలంలో దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా ప్రభుత్వం రాష్ట్

నేటి ప్రధాన ఆంధ్ర సమస్యలు:

కృష్ణానదిపైరెగ్యులేటరు, రోడ్డుపంతెన నిర్మాణం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు

నేడు ఆంధ్రులను ఆందోళనపరచుచున్న కొన్ని ముఖ్య సమస్యలను గూర్చి యిక్కడ చర్చించదలిచాను. ఆహారవిషయము ప్రథమ ఆత్యవసరమని చెప్పనక్కరలేదు పశ్చిమాంధ్రంలో (రాయలసీమ) భీకరకాటకము చెలరేగినది ఈ సంవత్సరము వర్షాభావముచే మిగిలిన ఆంధ్ర జిల్లాలలోకూడా మెట్ట తాలూకాలలో పంటలు పాడైనవి. చెరువులలోకి ఏమాత్రం నీరు రాలేదు కాటకపు పరిస్థితులు యేర్పడినవి. పైగా విజయవాడ వద్ద కృష్ణమీద నూరు సంవత్సరముల క్రితము నిర్మింపబడిన ఆనకట్టకు ప్రమాదస్థితి యేర్పడి, పదిలొండులక్షల యకరాల డెల్టాభూమి పాడుబడేస్థితి కలిగినది పేరు కృష్ణమూర్తిగారిలాంటి గొప్ప యింజనీర్లు దానిని బాగుచేయుటలో ప్రాణములు కోల్పోయారు.ఏదో విధంగా యీ సంవత్సరానికి కృష్ణా డెల్టా కాపాడబడింది కాని ఆనకట్ట శాల ప్రమాదములోనుండి రక్షింపబడవలసియున్నది. అందువలన శ్రీ వెంకట కృష్ణయ్యగారు కమిటీ నిఫార్సు చేసినట్లు రెండుకోట్లరూపాయలు లెచ్చించి ఆనకట్టకు పడిమరభాగమున కృష్ణమీద రెగ్యులేటరు-రోడ్డువంతెనను నిర్మించుటకు మద్రాసుప్రభుత్వం తక్షణమే పూనుకోవలెను. యీ పని పూర్తి అయ్యేవరకు ఆంధ్రులు నిద్రపోరాదు.

పెన్న, కృష్ణ, గోదావరి నదుల మీద ఇదివరకు ఒక్కచోట గూడా రోడ్డువంతెన లేకపోలేదు. కాని కావేరి నదిమీద తొమ్మిది రోడ్డువంతెనలు కట్టబడినవి! మద్రాసునుండి కలకత్తాకు పరాపడిపోవుటకు పెన్న, కృష్ణ,గోదావరినదులమీద రోడ్డువంతెనలు అవసరం. యివి ఆంధ్రజిల్లాలమధ్య రాకపోకలకు మిగుల సౌలభ్యము కలుగజేయును. ఆంధ్రులందోళన చేయగా, చేయగా పెన్నమీద వంతెన నిర్మాణం ప్రారంభమయింది. గోదావరియొక్క గౌతమి, వసిష్ఠపాయలమీద రెండు వంతెనల కట్టుటకు భారతప్రభుత్వమువారి చేమంజూరు చేయబడి, ఒకదానిమీద పని ప్రారంభమగుచున్నది. కృష్ణానదిమీద రోడ్డువంతెన కూడా మంచివర్షణాళికలో చేర్చబడినట్లున్నా, 1954 లోగాని ప్లానులు, అందనాలు, తయారుకావనీ, భారతప్రభుత్వ మెంటులో ప్రభుత్వము వారి చే ప్రకటింపబడినది. యిప్పుడుకృష్ణమీద రెగ్యులేటరు అతి తొందరగా కావలసియున్నందున, రోడ్డువంతెన గూడా తక్షణంకట్టించవలెనని,మద్రాసుశాసన సభలోని, పార్లమెంటులోని ఆంధ్రప్రభృతులు ఆందోళన చెయ్యాలి.

ఇక కృష్ణా గోదావరినదుల జలములు సముద్రములో కలిసి — దుర్వినియోగపడకుండాను అవధులు ప్రవహించుచున్న ఆంధ్రప్రాంతముల పన్నిటినీ సస్యశ్యామలముగా చేసే విశాలాంధ్ర ప్రజల ఆహారకొరతను తీర్చుటకును మూతన ప్రాజెక్టులను నిర్మాణముచేసే విషయములో,గోదావరినదిమీదకంటె ముందుగా నిరంతర తెనుపీడితియై, అన్నివిధములా వెనుకబడియున్న పశ్చిమాంధ్ర (రాయలసీమ) జిల్లాలకు వెంటనే లాభమునకలుగజేసి అవటినుండి తెనుదేవతను పారద్రోలే కృష్ణాప్రాజెక్టులకే ముందుగా నిర్మించడము సమంజసము. న్యాయము. ఆంధ్రజాతీయదేవాలయములో బలహీనముగానున్న అంగమును పొష్టముగా చేయుట విధ్యుక్తధర్మము. గనుక ఇదివరకు గోదావరిమీద కట్టుటకు ప్లానులు అంచనాలు తయారైన రామపాదసాగర ప్రాజెక్టుకంతకాల మాగినను ఆంధ్రులు కినుక పొందనక్కరలేదు. అంతేగాక ఈ రెండు నదులమీద నిర్మించే పెద్ద ప్రాజెక్టులు పశ్చిమాంధ్రమునకు లాభకరముగాను, మద్రాసు - హైదరాబాదు స్టేటులుకలసి నిర్మించినవిగాను ఉండాలి గాని సిద్ధేశ్వరంవద్ద కృష్ణమీద వర్యాయరు నిర్మాణము రాయలసీమ లాభముకొరకు జరుపుతామని చెప్పి 1947 మొదలు 1951 వరకు మద్రాసు ప్రభుత్వములోనున్న అరకమంత్రులు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టపేర కృష్ణనీటిని ఆనికట్టులు ఎక్కువగా అరవజిల్లాలైన చంగల్పట్టు, ఉత్తరదక్షిణ ఆర్కాటు జిల్లాలవారికి ఉపయోగపడేటట్లు ఒక ప్రాజెక్టును 690 యూనిట్ల నీటితో తయారుచేసి ఆంధ్రులు మోసము చేసినారు. ఆకాలములోనున్న ఆంధ్రమంత్రులందరూ అట్టిఆంధ్రద్రోహమునకు సమ్మతించినారు. తమ మంత్రిపదవులకొరకు అరవమంత్రులకు లోబడిపోయి ఆంధ్రప్రజల అనురాగమును కోల్పోయినారు.

1951 లో కృష్ణ నీటిపంపిణీలో వెయ్యియూనిట్లలో 470 యూనిట్లు మాత్రమే మద్రాసుస్టేటు వంతుకు వచ్చినందుకు 690 యూనిట్లనుండి 470 యూనిట్లకు తగ్గించి ఉత్తరదక్షిణార్కాటు జిల్లాలు తీసివైచి రాయలసీమకు వెలూరుకు కావలసిన షుమారు పందయూనిట్లలోగా నీరుగాక మిగతా 870 యూనిట్ల నీటిని పూర్తిగా చెంగల్పట్టుజిల్లాకు వాడేటట్లు మార్చినారు. ఇందువల్ల మిగతా ఆంధ్రప్రాంతములకు న్యాయముగా చెందిన కృష్ణనీరు యావత్తు అరవజిల్లా కుపయోగపెట్ట మద్రాసుప్రభుత్వం తక్షణమే పూనుకోవలెను. యీ పని పూర్తి అయ్యేవరకు ఆంధ్రులు నిద్రపోరాదు.

పెన్న, కృష్ణ, గోదావరి నదులమీద ఇదివరకు ఒక్కచోట గూడా రోడ్డువంతెన లేకపోలేదు. కాని కావేరి నదిమీద తొమ్మిది రోడ్డువంతెనలు కట్టబడినవి! మద్రాసునుండి కలకత్తాకు పరాపడిపోవుటకు పెన్న, కృష్ణ,గోదావరినదులమీద రోడ్డువంతెనలు అవసరం. యివి ఆంధ్రజిల్లాలమధ్య రాకపోకలకు మిగుల సౌలభ్యము కలుగజేయును. ఆంధ్రులందోళన చేయగా, చేయగా పెన్నమీద వంతెన నిర్మాణం ప్రారంభమయింది. గోదావరియొక్క గౌతమి, వసిష్ఠపాయలమీద రెండు వంతెనల కట్టుటకు భారతప్రభుత్వమువారి చే మంజూరు చేయబడి, ఒకదానిమీద పని ప్రారంభమగుచున్నది. కృష్ణానదిమీద రోడ్డువంతెన కూడా మంచివర్షణాళికలో చేర్చబడినట్లున్నా, 1954 లోగాని ప్లానులు, అందనాలు, తయారుకావనీ, భారతప్రభుత్వ మెంటులో ప్రభుత్వము వారి చే ప్రకటింపబడినది. యిప్పుడుకృష్ణమీద రెగ్యులేటరు అతి తొందరగా కావలసియున్నందున, రోడ్డువంతెన గూడా తక్షణంకట్టించవలెనని,మద్రాసుశాసన సభలోని, పార్లమెంటులోని ఆంధ్రప్రభృతులు ఆందోళన చెయ్యాలి.

ఇక కృష్ణా గోదావరినదుల జలములు సముద్రములో కలిసి — దుర్వినియోగపడకుండాను అవధులు ప్రవహించుచున్న ఆంధ్రప్రాంతముల పన్నిటినీ సస్యశ్యామలముగా చేసే విశాలాంధ్రప్రజల ఆహారకొరతను తీర్చుటకును మూతన ప్రాజెక్టులను నిర్మాణముచేసే విషయములో,గోదావరినదిమీదకంటె ముందుగా నిరంతర తెనుపీడితియై, అన్నివిధములా వెనుకబడియున్న పశ్చిమాంధ్ర (రాయలసీమ) జిల్లాలకు వెంటనే లాభమునకలుగజేసి అవటినుండి తెనుదేవతను పారద్రోలే కృష్ణాప్రాజెక్టులకే ముందుగా నిర్మించడము సమంజసము. న్యాయము. ఆంధ్రజాతీయదేవాలయములో బలహీనముగానున్న అంగమును పొష్టముగా చేయుట విధ్యుక్తధర్మము. గనుక ఇదివరకు గోదావరిమీద కట్టుటకు ప్లానులు అంచనాలు తయారైన రామపాదసాగర ప్రాజెక్టు కొంతకాల మాగినను ఆంధ్రులు కినుక పొందనక్కరలేదు. అంతేగాక ఈ రెండు నదులమీద నిర్మించే పెద్ద ప్రాజెక్టులు పశ్చిమాంధ్రమునకు లాభకరముగాను, మద్రాసు - హైదరాబాదు స్టేటులుకలసి నిర్మించినవిగాను ఉండా

జండు ఓవోయుటొలిన్

(ZANDU OVOYUTOLIN)

స్త్రీల గర్భాశయ రోగములకు ప్రత్యేకముగు మందు ఇది ముట్టుకట్టకొప్పి, ఋతుస్రావము సరిగా లేకుండుట, అధికముగా వగుట, శ్వేతప్రదరము, గర్భ ప్రావము, గర్భపాతము, గర్భాశయమునందు కొప్పిమున్నగువాటికి బాగుగుట్టును.

ఇందు ఎలెక్ట్రిస్, అలోక, అలోనూ, అసఫ్టా, పైబర్నిం, కెశావరి, లోద్ర, సులాంచి, గ్లిజరిన్, అనువని కలవు

6 బొమ్మలు రు. 4—0—0.

మందులు మామూలలో, జండు కంపెనీ ఏజంట్లవద్దను దొరకును.

సోల్ ఏజంట్సు:

ధామోదర్ అండ్ కో,

118, పైనియప్ప బాయక్ స్ట్రీట్, మద్రాసు - 3.

బ్రాంచ్ 10/94, పెయిక్ బజార్, విజయవాడ.

"ZANDU"

రాష్ట్రంలో పలుచోట్ల హర్తాల్సు

శ్రీరాములుగారి ప్రాయోపవేశం పట్ల సానుభూతి ప్రకటన

నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థన

తక్షణమే ఆంధ్రరాష్ట్ర మేర్పరచి శ్రీ పొట్టి శ్రీరాములుగారిని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ చీరాల పురపాలకసంఘంవారు ఈ నెల 12 వ ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు. స్థైర్యశ్రీ పిడి జానకీశ్వరరావుగారు సమావేశానికి అధ్యక్షతవహించారు. (స్వ. వి.)

విజయవాడ కూరగాయల వర్తకసంఘం అభ్యర్థన

విజయవాడ కాళేశ్వరరావు మున్సిపల్ జనరల్ మార్కెట్టులోని శ్రీసత్యనారాయణస్వామికూరగాయలయిల చిల్లర వర్తకసంఘంవారు శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా ఈ నెల 11 వ తేదీన హర్తాళ్ చేశారు. ఈ నెల 5 వ తేదీన ఈ సంఘం కార్యవర్గంవారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నాయకులు ప్రభుత్వము పూనుకోవాలనీ, శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశదీక్షను బలపరుస్తున్నామనీ తీర్మానాలు చేశారు.

భీమవరం సహకార సంఘం డైరెక్టర్ల అభ్యర్థన

నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రమేర్పరచి శ్రీపొట్టి శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ భీమవరం సహకార సంఘం డైరెక్టరు శ్రీ ఎస్ తిరుపతిరాజుగారి అధ్యక్షతన సభజరిపి తీర్మానించారు. (స్వ. వి)

యలమంచిలి

యలమంచిలి శ్రీ వీరు వాయదు స్మారక భవనంలో సర్వసిద్ధితాలూకా కృషికార్ లోక్ పార్టీ కార్యకర్తలు, కిసాన్ కార్మిక కార్యకర్తలు శ్రీ ఆడారిఅప్పలనాయుడుగారిఅధ్యక్షతన ఈ నెల 9 వ తేదీన సమావేశమై నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచి శ్రీపొట్టి శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానంచేశారు.

మార్కాపురంలో

మార్కాపురం తాలూకా కాంగ్రెసు సహాయకార్యదర్శి శ్రీరాయుడు రామయ్యగారి అధ్యక్షతన ఈ నెల 10 వ తేదీన నిరాహారదీక్ష పాటిస్తున్న శ్రీపొట్టి శ్రీరాములుగారి పట్ల సానుభూతిగా సభజరిగింది. పశ్చిమ ఆంధ్రరాష్ట్రమేర్పరచాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ ఒక తీర్మానం నిరాహారదీక్ష నిరమించవలసిందిగా శ్రీరాములుగారిని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు మద్రాసు కమిటర్ రాష్ట్రంగా చెయ్యాలని కూడా సభలో సూచించారు శ్రీశ్రీ రాములుగారి నిరాహారదీక్షను గురించి శ్రీరామయ్య ప్రభృతులు సభలో ప్రసంగించారు. (స్వ. వి)

పార్వతీపురంలో హర్తాళ్

పార్వతీపురంలో యీనెల 18 వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా హర్తాళ్ జరిగింది. 12 సాయంకాలం శ్రీ అయ్యగారి జగన్నాధరావుగారి అధ్యక్షతన సానుభూతిసభ జరిగింది. సుమారు రెండు వేలమంది సభకు హాజరయినారు. శ్రీ ఎం వి రమణమూర్తిగారు శ్రీరాములుగారిపట్ల సానుభూతి తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని డాక్టర్ ఆదినారాయణరావు ప్రభృతులు బలపరిచారు. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడ్డది.

నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర మేర్పాటుచేయగలవని ప్రధాని నెహ్రూ ప్రకటనను ప్రశంసిస్తూ వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచకపోతే విపత్కరపరిస్థితులేర్పడగలవని సూచిస్తూ, పండిత నెహ్రూ హామీ దృష్ట్యా నిరాహారదీక్ష విరమించి, ఆంధ్రుల చిరకాలవాంఛితం ఆచరణలోకి వచ్చే అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీరాములుగారిని అభ్యర్థిస్తూ తీర్మానాలు చేశారు. (స్వ వి)

పెనుమంత్రలో హర్తాళ్

ఈ నెల 18 వ తేదీన శ్రీపొట్టి శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా హర్తాళ్ జరిగింది దుకాణాలు మొదలయినవన్నీ మూసివేయబడినవి. విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు. నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆ సాయంకాలం జరిగినసభలో ఏకగ్రీవంగా తీర్మానింపబడ్డది. స్వ.వి.

చెరుకుపల్లి విద్యార్థుల సమ్మె

శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా యీనెల 11 వ తేదీన చెరుకుపల్లిలో విద్యార్థులు సమ్మెచేశారు. శ్రీ పూలకోటయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ దళిత సూర్యప్రకాశరావుగారు ఆంధ్రరాష్ట్రోద్యమంగురించి వివరించారు.

అనకాపల్లిలో హర్తాళ్

ఈ నెల 10 వ తేదీన యీ వూళ్లో హర్తాళ్ జరిగింది. శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా శ్రీయుతులు ఎస్. ఎస్. ఎస్.రాజా విళ్ళపాటి పెదసూర్యనారాయణగారు, కనూరు బుచ్చి మోహనరావుగారు ప్రభృతులు ఉపవాసం చేశారు. 9 వ తేదీన శ్రీ కోటేటి సూర్యరాజుగారి అధ్యక్షతన సభలో వివిధ పక్షాలవారు పాల్గొని ఆంధ్రరాష్ట్రావశ్యకతను వివరిస్తూ తీర్మానాలు చేశారు.

వేగేశ్వరపురంలో హర్తాళ్

శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా ఈ నెల 10 వ తేదీన వేగేశ్వరపురంలో హర్తాళ్ జరిగింది గత వారంలోజులుగా రైళ్ళు ఆపడం మొదలైనవి జరుగుతున్నంగువల్ల పోలీసువారు జాగ్రత్తచర్యలు తీసుకొంటున్నారు ఇంకా కొన్ని లోజులపాటు హర్తాళ్ జరుగనున్నట్లు తెలుస్తున్నది

రెంటచింతలలో హర్తాళ్

ఈ నెల 11-వ తేదీన యిక్కడ హర్తాళ్ జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు బెజవాడ-మాచెర్ల రైలును 55 నిముషాలసేపు ఆపివేశారు. సాయంకాలం శ్రీ కట్టుమూరి భిక్షాలుగారి అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రరాష్ట్రం నిర్మింపవలసిన అవసరం గురించి, శ్రీరాములుగారి ప్రాయోపవేశం గురించి డాక్టర్ ఎస్. ఎస్ శాస్త్రి, కోనూరి వీరాచారిప్రభృతులు ఉపన్యసించారు. నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచి శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ కొన్ని తీర్మానాలు చేశారు.

రామచంద్రపురంలో హర్తాళ్

శ్రీరాములుగారిపట్ల సానుభూతిగా ఈ నెల 12 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంలో హర్తాళ్ జరిగింది. సాయంకాలం శ్రీ జటప్రోలు బ్రహ్మానందంగారి అధ్యక్షతన జరిగిన సభలో నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచి శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానంచేశారు.

సోంపేటలో హర్తాళ్

స్థానికబోర్డు హైస్కూలు విద్యార్థులు ఈ నెల 11 వ పమ్మెచేసి ఆంధ్రరాష్ట్ర నినాదాలతో పెద్ద ఊరేగింపు జరిపారు. దుకాణాలన్నీ మూసివేయబడినవి. ఆనాటి సాయంకాలం పార్కులో శ్రీ కె. కొండారావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీరాములుగారిపట్ల సానుభూతి ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

రాజాంలో హర్తాళ్

స్థానిక విద్యార్థులు పమ్మెచేశారు. పట్టణమంతా హర్తాల్ జరిగింది సాయంకాలం జరిగిన సభలో నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానం చేశారు.

గుంటూరుజిల్లా విద్యార్థి సమ్మేళనం కన్వీనరు ప్రకటన

నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పరచడానికి ప్రభుత్వము సిద్ధంగా వున్నదని ప్రధాని నెహ్రూ యిటీవల చేసిన ప్రకటనను ప్రశంసిస్తూ, ఆప్రకటనదృష్ట్యా నిరాహారదీక్ష విరమించవలసిందిగా శ్రీ రాములుగారిని అభ్యర్థిస్తూ గుంటూరుజిల్లా విద్యార్థి సమ్మేళనం కన్వీనరు శ్రీ వై. ఆర్. కె. రెడ్డిగారొక ప్రకటన చేస్తున్నారు.

నిడుబ్రోలు గ్రామాభ్యుదయ సమితి సహాయకార్యదర్శి విజ్ఞప్తి

ఆంధ్రరాష్ట్ర సమస్య పరిష్కారమయ్యే సూచనలు కనపడుతున్నవి కనుక శ్రీ ప్రకాశంగారుకూడ మిగతా పార్టీలవారితో కలిసి రాష్ట్రసాధనకు పూనుకొని శ్రీరాములుగారి ప్రాణాలు కాపాడాలని నిడుబ్రోలు గ్రామాభ్యుదయ సమితి సహాయ కార్యదర్శి శ్రీ దొండపాటి రామారావుగారొక విజ్ఞప్తి చేస్తున్నారు.

బందరులో అఖిలపక్ష సమావేశం

ఈ నెల 9 వ తేదీన బందరు చింతగుంటపాలెం యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన శ్రీ కె. లక్ష్మీనరసింహశర్మగారి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది సుమారు 2000 మంది సభకు హాజరయినారు. ఆంధ్రలోవివిధ పార్టీలమధ్య సమైక్యతి సాధించడానికై నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారిని అభినందిస్తూ తీర్మానము చేశారు. మద్రాసునగరం పైన ఆంధ్రులకుగల హక్కులను బలపరుస్తూ శ్రీ ఎన్. భక్తవత్సలంగారు ప్రసంగించారు

అధ్యక్షులు తమ ప్రసంగంలో ఆంధ్రరాష్ట్రమేర్పాటు విషయంలోను, మద్రాసునగరం భవితవ్యం విషయంలోను ప్రస్తుతమున్న వివిధ ప్రతిపాదనలను సమూలంగా పరిశీలించి కమ్యూనిస్టులు పైకురిని తీవ్రంగా ఖండించారు. (స్వ. వి.)

వీలైనంత తక్కువ ఖర్చుతో ఎక్కువ భూమిని సాగులోకి తేవాలి

తమ ప్రాజెక్టుల విధానంపై ప్లానింగ్ కమిషన్‌కు మద్రాసు ప్రభుత్వ నివేదిక

మద్రాసు, డిసెంబరు 15: భోర్లా కమిటీ ప్రతిపాదనలను విమర్శిస్తూ, కృష్ణా - పెన్నారు ప్రాజెక్టును సమర్థిస్తూ, మద్రాసు ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించిన మెమొరాండం చాలాభాగం నిన్నటి పత్రికలలో నే ప్రకటింపబడింది. భోర్లా కమిటీవారు చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై ప్రభుత్వ విమర్శను ఎగువ ప్రచురించడమైనది.

నందికొండ ఆనకట్ట, కృష్ణ దక్షిణపుటొడ్డుకాల్వ కట్టడము, ఆక్షేపణీయమూఅయిన గుణములు గల్గి ఉన్నవి. రిజర్వాయరు మొత్తం పరిమాణాన్ని బట్టిమాత్రేప్రయోజనకరంగా ఉండే భాగం చాలా స్వల్పమైనది. ఇతర ప్రత్యామ్నాయాలకన్న కట్టడం పని అయిదింతలు ఉన్నది నది పడకకు 245 అడుగులఎత్తున కాల్వప్రారంభింపబడవలెను. తలదగ్గరనుండి రెండు మూడు మైళ్లు టెన్నెల్ అవసరం కాల్వ చాలా పెద్దది. పైగా అంతా కొండప్రదేశం, మట్టిఉన్నచోటైనా ఆరుఅంగుళాలు మాత్రమే పైకి మట్టి ఉంటుంది. కాల్వపొడవు 350 మైళ్లు. అయితే 224 మైళ్లకు తగ్గింద వచ్చు కాల్వ క్రింద పాసు అవుతుందని ఎంచిన పరిమాణం చాలా ఎగువన ఉన్నది. ఇంగువల్ల కాల్వను ఇంకా విస్తృతం చేయవలసి ఉంటుంది.

దిగువ కృష్ణా ఎడమఒడ్డు కాల్వ గూడా, ప్రదేశం దుర్గమమైనందున టెన్నెల్ నిర్మాణమునకు ఖర్చుఎక్కువ అగును ఇతర పనులున్నందును దాని ఖర్చు కొంచెం ఎక్కువగానే కనిపించగలదు విపరములుపరిశీలన ఇంకా జరుగదని కమిటివారే అభిప్రాయ పడ్డారు. దిగువకృష్ణ దక్షిణకాల్వక్రింద విల్లకాల్వలఅందనా ఎకరానికి రూ40 చొ॥న వేస్తూ కమిటీవారు ఇల్లా అన్నారు.

"కృష్ణా-పెన్నారు రేటు కంటె కొంచెం తక్కువ ఈ రేటుఅయితే ఈ తక్కువరేటు సబబైనదే. చాలా పాసుభూమి మెట్ట. కాల్వల పరిమాణం గూడా కొంచెం తక్కువ పరిమాణమైన అంచనా తయారయ్యేముందు వివరమైన సర్వే జరగాలి"

పైగా కృష్ణా-పెన్నారును కమిటీవారు విమర్శిస్తూ" అనేక చెర్వులవల్ల సాగుఅవుతూ, ఇంతదుర్భిక్షంఅనుభవించిన ప్రాంతాలకు పెన్నమీంచి కృష్ణానదీ జలాలను తరలించుకుపోవడం సబబుగాదు" అన్నారు. అయినా, అదే విధాన కృష్ణా పెన్నారు స్కీములోని మూడిరి ప్లానువిధానాన్నే కమిటీవారు సూచించి వారు చెప్పిన ప్రాంతాలనే-అదే పెన్నలో నీళ్లు లేకపోవడానికి ఒక కాల్వను సూచించారు.

కృష్ణ పడమటివైపు కాలువ దిగువభాగమునగల ప్రాంతంలో చాలా చిన్న చెరువులు పెద్దచెరువులున్నాయి. ఈచెరువులు నీటి పారుదల పాకర్యాల వర్తర అభివృద్ధికి విశేషంగాఉపకరించగలవు. ఈచెరువుల మొత్తం ఆయకట్టువాదాదాపు 2 లక్షల ఎకరాలైయున్నవి. అయినే వీటికి ప్రస్తుతం సపయి చాలటంలేదు. పై చెరువులకు శాశ్వతమైన నీటిసప్లయి లభించునపే సమ్మకముంటే పరిస్థితులు చక్కబడగలవు. (హెచ్) కృష్ణా పెన్నార్ నదులను కలపటానికి కూడా కమిటీ ఉద్దేశిస్తున్నది. అయితే యీ కాలువ గుంటూరు మొదలైన ప్రాంతాలమార్గాన చాలా పొడవైనదిగా ఉంటుంది (వి) పులిచింతల ఆనకట్టు కట్టటానికి కమిటీ వేసిన రూ. 7.50 కోట్ల ఎస్టిమేటు అంగీకార యోగ్యమై యున్నట్లు తోచదు. 1910 లో యీప్రాజెక్టు నిర్మాణానికి రూ 8.84 కోట్లుఖర్చు పట్టవచ్చునని అంచనా వేయబడింది. ఇప్పటి ఎక్కువరేట్ల ప్రకారం అందుకు వ్యయం రూ 26 కోట్లకు పైబడవచ్చును. వేరే మార్గాన ఆనకట్టు కట్టినప్పటికికూడా వ్యయం బహుశా రూ. 7-50 కోట్లకంటే ఎక్కువగానే ఉంటుంది.

ప్రాధాన్యక్రమం నిర్ణయం

ఇదివరకే పరిశీలన అయిన సిద్ధేశ్వరం ప్రాజెక్టును రెండోదశకు వెళ్లేసి మద్రాసు ప్రాంతంవైపున యింకా విస్తరంగా పరిశీలన చేయవలసియున్న నందికొండ ప్రాజెక్టును మొదటి దశలోనే తీసుకోవాలో వద్దనుగా తున్నది.

(కే) విస్తారమైన ప్రదేశాలలో మెట్టపంటలు పాసుచేయటానికి నీటి వసతి కలుగజేయుటకు కమిటీ తలపెట్టుతున్నది. ఇపుడు ఎక్కువగా కావలసింది లియ్యంగాని జొన్నలు కావు

(యల్) గోదావరినీరు కృష్ణానదికి కలపవచ్చునని ఆపనే జరిగితే మద్రాసుకు దక్షిణాంగానుండే ప్రాంతాలకు కూడా నీరు సప్లయిచేయ పొధ్యమౌతుందని కమిటీవారు తలుస్తున్నారు. ఈ విషయమై యింకా కొంత పరిశీలన అవసరమగునని కూడా తెలుపుతున్నారు.

గోదావరి, కృష్ణానదుల జలాలను కలిపే స్కీము ఆలోచించినపుడు గుంటూరు ప్రాంతానికి గోదావరి నీరు సప్లయి చేయడం ఎంతవరకు పొధ్యపడగలదనే అంశాన్ని కమిటీ ఎందుకు ఆలోచించలేదో విదితము గాకున్నది

ప్రత్యామ్నాయ ప్రణాళికలు

కడప, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు, కృష్ణాజిల్లాల భూముల పాసుకు కృష్ణ గోదావరి నదుల నీరు వినియోగించుకొనేందుకు ఎన్నయినా స్కీములు తయారు చేయడం పొధ్యం. కృష్ణానదీజలాల వినియోగమునకు అనువైన ఒక స్కీము దిగువ వివరింపబడియున్నది

(1) పెన్నార్ రిజర్వాయరు లేకుండా ఒక స్కీము అంగలో యిమిడి ఉంటాయి. (ఏ) సిద్ధేశ్వరం రిజర్వాయరు (బి) మిట్టకందకోత (సి) కృష్ణ పెన్నార్ తూర్పు కాలువ (డి) కృష్ణ పెన్నార్ పడమర కాలువ (ఇ) కావలి కాలువ (యఫ్) కనుపూర్ కాలువ (జి) పెన్నార్ బారిజి (హెచ్) మదరాసు కాలువ- ఈ స్కీమునకు పూర్తిగా రూ 51 కోట్లు ఖర్చు పట్టుంది. దానివల్ల 10 లక్షల యకరాలలో మొదటి పంట 3 లక్షల ఎకరాలలో రెండో పంట పాసుఅవుతుంది.

(2) పెన్నార్ రిజర్వాయరుతో పనే పైపాలాలో గల కాలువలు రిజర్వాయర్లను వాటితోపాటు సోమేశ్వరంవద్ద రిజర్వాయరు కలిపి నిర్మించుటకు రూ 71 కోట్లు పట్టుంది. 10 లక్షల ఎకరాలలో మొదటి పంట 5 5 లక్షల ఎకరాలలో రెండోపంట పాసు అవుతుంది.

(3) పై రెండుప్లానులు చేర్చబడిన నందికొండ ప్లాను-ఈ ప్లానులో (1) పులిచింతల ఆనకట్టు అందులోనుండి పులిచింతల ఆయకట్టు సాగుచేసేందుకు కమిటీ ఉద్దేశించిన ప్లాను ప్రకారం ఒక కాలువ ఉంటుంది. (2) కృష్ణా పెన్నార్ ప్రాజెక్టులో తలపెట్టిన విధమున పెన్న ఉత్తర కాలువ (ఈ ప్రాంతానికి కమిటీ సూచించిన మార్గంవల్ల ఎంత ఎంత ఖర్చు కాగలదో యీ పద్ధతివల్ల ఎంత ఖర్చు కాగలదో పరిశీలించాలి)

(8) పులిచింతల పెన్నారు కాలువల నీరు పల్లాలని ప్రాంతాలను పాసుచేయటానికి నందికొండ కుడివైపు కాలువ. అయితే దీనినుండి మదరాసు కాలువకు నీరు సప్లయి పొధ్యంకాగు. (4) ఒకటి రెండు పేరాలలో పేర్కొన్న పనులు ఈ ప్రతిపాదనలను అనుసరించి నందికొండ ఆనకట్టను హైదరాబాదువారు కోరుతున్నంత ఎత్తులో కట్టవలసిన అవసరం ఉండదు-నందికొండనుండి దక్షిణకాలువకు సంబంధించినవరకు నందికొండడాము కేవలం డైవర్షన్ డాముగా మాత్రమే ఉంటూ కాల్వకు కావలసిన నీరు సిద్ధేశ్వరం దగ్గిర నిల్వచేయ బడుతుంది. ఈ పరిస్థితులలో సిద్ధేశ్వరం రిజర్వాయరును కృష్ణ పెన్నార్ ప్రాజెక్టులో ఊహించిన రీతిగా ఉండవలసి ఉంటుంది మొదటి దశలోనే మిట్ట కందలను బాగా పెడల్పు రిజ పేలకనెక్కుల నీరు ప్రవహించేటట్టుగా కోయవలసి ఉంటుంది ఈ చివర సూచించిన దానిలో నందికొండకు సంబంధించినంత మాత్రం తప్ప మిగతా పన్ని కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు అంతర్భాగంగా పరిశోధన చేయబడి నిర్మాణమునకు సిద్ధంగా ఉన్నవి.

ప్రభుత్వ విధానం

ఈ విషయంలో మదరాసు ప్రభుత్వ విధానం ఏమిటంటే (ఎ) కృష్ణానదీ జలాల వినియోగాలకు తయారుచేసే పథకము వీలైనంత తక్కువ ఖర్చుతో పొధ్యమైనంత ఎక్కువ భూమిని సాగులోకి తెచ్చి ఉత్పత్తి పెరిగేదిగ వుండాలి. నిరంతరముగ వర్షాభావానికి గురి అవుతున్న కర్నూలు, కడప చిత్తూరు జిల్లాలున్నూ వాటితో పాటు గుంటూరు నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు లాభించెదిగ వుండాలి.

గోదావరి స్కీములు, కృష్ణా గోదావరి నదులను కలిపే స్కీములు ఫలించి అదనముగ నీరు లభించే ఎడల అప్పటి పరిస్థితులనుబట్టి కాల్వలను పొడిగించి పాసుబడిని అభివృద్ధి చేయుట గురించి పరిశీలించాలి.

(బి) కృష్ణా జిల్లాల్లో మదరాసు వాటాకు వచ్చిన నీరు సమగ్రంగ న్యాయముగ వినియోగము కావాలంటే మొదటి దశల

సిందియా

మద్రాసు - రంగూను

S. S "జలదుర్గ"

హఠాత్తుగా సంభవించిన కొన్ని పరిణామములవలన S. S. "జలదుర్గ" 18 డిశంబరు 1952 తేదిన ప్రయాణము కొనున్నది. పై తేదిన మ॥ 2 గంటలకు దక్షిణ రేవు నెం. 1 ద్వారా ఓడ ఎక్కవలెను.

ఏజంట్లు:

కే పి వి షేక్ మహమ్మద్ కాదర్ అండ్ కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు - 1.

ఫోన్: 4972/8.

కావలెను

మచిలీపట్నం, హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో రొట్టి ప్రతిఫలము లేక (Without any honororiam) పార్టు టైమ్ దంతవైద్యుడుగా పని చేయుటకు తగిన అర్హతలు గల దంతవైద్యులనుండి 10-1-53 తేదివరకు దరఖాస్తులు కోరబడుచున్నవి నిర్ణయింపబడిన దరఖాస్తు ఫారమునకు దిగువ సంతకము చేసిన వారికి వ్రాసి తెప్పించుకొనవలెను.

యస్. రాజమాణిక్యం,
డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, కృష్ణా
6-12-52. మచిలీపట్నం

మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ వర్క్సు డిపార్టుమెంటు టెండరు నోటీసు

దిగువ వివరించిన కంట్రాక్టు పనులకు సీలుచేసిన టెండర్లు కార్పొరేషన్ కమిషనరుగారు మద్రాసు రిపన్ బిల్డింగ్సులందలి తమ ఆఫీసువద్ద 1952 డిశంబరు 24-వ తేది మధ్యాహ్నము 3 గంటలవరకు దాఖలు చేసికొందురు. టెండర్లు నిర్ణయించిన ఫారములో చెల్లింపవలెను. సదరు ఫారము 1-కి రు.5/-లు చెల్లించి, మద్రాసు కార్పొరేషను స్పెషల్ ఇంజనీరవద్ద పొందవచ్చును ప్రతి టెండరు వెంట, టెండరు వివరములకు యెరుగురుగా తెలుపబడిన బయానా మొత్తము రొక్కముగా కార్పొరేషన్ ఖజానాలో చెల్లించిన రసీదు జతపర్చి పంపవలెను

(1) కక్కసు నిర్మాణమునకు కంట్రాక్టు నం. 240
జార్జు టీచ్ రోడ్డునందు స్వీపింగు బోగీ రోడ్డు ప్రవేశమువద్ద ఒక పబ్లిక్ కక్కసు నిర్మించుట.
టెండరు డిపాజిట్టు రు 250/-

(2) పీన వర్కు కంట్రాక్టు నం. 345.
ఎగ్మూరు హైరోడ్డు, లాంప్సు గార్డన్ యేరియాలో రైడర్ మురుగునీటి గొట్టాలు వేయుట.
టెండరు డిపాజిట్టు రు 300/-

మద్రాసు. 12-12-1952. } సి నరసింహం, కమిషనరు.

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మద్రాసు ఎలక్ట్రిసిటీ సిస్టమ్ జనరేషన్ సర్కిల్.

బిల్లివాక్కం, చేసిక్ బ్రిడ్జి పవర్ స్టేషనులవద్ద బొగ్గు పనులు (Coal hanling) నిర్వహించుట వగైరా.

కవరుపై "చేసిక్ బ్రిడ్జి, బిల్లివాక్కం పవర్ స్టేషన్ వద్ద బొగ్గు పనులు (Coal handling) నిర్వహించుట వగైరా" అని వ్రాసి, టెండరు పేరు వివరముగా వ్రాసి పంపుకొన్న పీలు చేసిన టెండరు మద్రాసు-12 చేసిక్ బ్రిడ్జి యం ఇ సి పవర్ స్టేషన్‌నందలి తమ ఆఫీసువద్ద సూపరింటెండింగు ఇంజనీరు (జనరేషన్) మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్‌వారు, 31-12-1952 తేది మధ్యాహ్నం 3 గంటలవరకు అంగీకరింతురు ఈ టెండర్లు చేసిక్ బ్రిడ్జి, బిల్లివాక్కం పవర్ స్టేషన్‌లవద్ద బొగ్గు పనులు నిర్వహించుట వగైరా ఒక సంవత్సరం వరకు చేయుటకై పిలువబడుచున్నవి.

టెండర్లు డిపార్టుమెంటు వారు నిర్ణయించిన షెడ్యూలులోనే వుండవలెను. టెండరు నోటీసుతో కూడిన డిపార్టుమెంటు షెడ్యూలు గల పెట్టె 1-8 రు 2—0—6 లు పేల్సు టాక్సుతో చేర్చి చెల్లించి, ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము 11 మొదలు మధ్యాహ్నము 3 గంటలలోగా మద్రాసు-12 చేసిక్ బ్రిడ్జి, యం. ఇ యస్. పవర్ స్టేషను వద్ద నున్న సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) వారి ఆఫీసువందు దరఖాస్తుచేసి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీరు (జనరేషన్) యం. ఇ సి వారు యే ఒక టెండరును గాని లేక అన్ని టెండర్లును గాని యెట్టి కారణములు చూపకయే నిరాకరించు అధికారము పొందియున్నారు.

(సం) ఏ ఆర్ యన్. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
(జనరేషన్)
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్,
థర్మల్ ఇంజనీరింగ్ పవర్ స్టేషన్,
చేసిక్ బ్రిడ్జి, మద్రాసు-12

Edited Printed & Published by Kambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, Madras.

వెస్ట్‌మినిస్టర్ ఆబేకి పోలీసు కాపలా

లండన్, డిసెంబరు 18: బ్రిటిష్ ప్రభువుల కిరీటధారణజరిగే వెస్ట్‌మినిస్టర్ ఆబేకి ఏకో 'ప్రమాదం వాటిల్లనున్నదని' సమాచారం తెలియగా గత రాత్రి ఆ చర్చికి పోలీసుకాపలా ఏర్పాటుచేశారు. పోలీసు ప్రధానకార్యాలయం వారు ఆ ప్రమాదం ఏమిటో తెలుపనిరాకరించారు.

మామూలు దుస్తులలోవుంటే పత్రేదారులూ, దిరీసులలోవుంటే పోలీసులూ ఆవేదిలుపులన్నీ మూసివేసి భవనపరిసరాలపై కాపువేసి కూర్చున్నారు. ఈ చర్చి పార్లమెంటు భవనానికి ఎదురుగావుంది. వచ్చే జూన్ 2-వ రెండవ ఎలిజబెత్ రాణిని ఈ చర్చిలోని బంగారు సింహాసనంమీద కూర్చోపెట్టి కిరీటం పెడతారు.

రేడియో

బుధవారం, డిశంబర్ 17వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె, 8 ఆంగ్లమున వా॥,

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1- మద్రాస్ (బి) వలె, 1-30 మద్రాస్ (ఎ) వలె, 1-40 హిందీలో వా॥, 1-50 తెలుగున వా॥, 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు,

సా॥ 5-30 ఎమ్ వినాయకరావ్ చౌదరి (గాత్రం), 5-50 వై తాతయ్య కొరిసెట్, 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలతి (రి) 7-45 కవితావ్యాసంగము (ప్రసంగం) పింగళి లక్ష్మీకాంతం 8 వాసిఫర్నిపీస్ (చారిత్రిక నాటిక) రచన. వావిలాల సోమయాజులు 8-30 ఎమ్ వినాయకరావ్ చౌదరి (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు 9-15 అలీ అక్బర్ ఖాన్ (సరోద్).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఎ. యస్ కృష్ణమూర్తి వీణ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1, మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (తి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె; 2-15 ఉన్నతిపాఠశాలా విద్యార్థులకు; 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు; (తమిళం) 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ 5-30 మా మీద హుస్సేన్ 5 (గాత్రం) 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 సరస్వతీ బలరామ 5 (గాత్రల) 7 సుబ్రహ్మణ్యభారతి కృతులు (రి) 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రిసమ్మేళనము; 7-45 ప్రహసనం (ప్రసంగం, తమిళం) 8 వి. గోవిందస్వామినాయకర్ బయోలిక్; 8-30 మన్నారుగుడి ఆర్ పాంబళికర్; 9 ఆంగ్లమున వా॥ 9-15 గ్రంథసమీక్ష (ఆంగ్లం) 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7.0 తెలుగున వా॥ 7-15 ఎమ్. యస్. సుబ్బలక్ష్మి (రి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2-0 గోటువాద్యము నిలయ విద్యాంసుడు 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 మద్రాసు (బి) వలె 6-20 వయోలిన్ 5 (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలతి (రి) 7-45 కవితావ్యాసంగము (ప్రసంగం) పింగళి లక్ష్మీకాంతం 8 వాసిఫర్నిపీస్ (చారిత్రిక నాటిక) రచన. వావిలాల సోమయాజులు 8-30 ఎమ్ వినాయకరావ్ చౌదరి (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు 9-15 అలీ అక్బర్ ఖాన్ (సరోద్).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఎ. యస్ కృష్ణమూర్తి వీణ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1, మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (తి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె; 2-15 ఉన్నతిపాఠశాలా విద్యార్థులకు; 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు; (తమిళం) 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ 5-30 మా మీద హుస్సేన్ 5 (గాత్రం) 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 సరస్వతీ బలరామ 5 (గాత్రల) 7 సుబ్రహ్మణ్యభారతి కృతులు (రి) 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రిసమ్మేళనము; 7-45 ప్రహసనం (ప్రసంగం, తమిళం) 8 వి. గోవిందస్వామినాయకర్ బయోలిక్; 8-30 మన్నారుగుడి ఆర్ పాంబళికర్; 9 ఆంగ్లమున వా॥ 9-15 గ్రంథసమీక్ష (ఆంగ్లం) 9-30 మద్రాసు (బి) వలె.

కమలాపురం తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం

గంగిరెడ్డిపల్లె, డిసెంబరు 10: పై సమావేశం 9 వ తేదీన యిక్కడ శ్రీ జి. గంగిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది తాలూకాలోను, జిల్లాలోను, కరువుపరిస్థితుల చర్చించిన తరవాత పాలగిరి గ్రామంలో జిల్లా తృతీయ రైతుమహాసభ జరపాలని నిర్ణయించి, యీ దిగువ వారితో ఒక ఆహ్వాన సంఘం ఎన్నుకున్నారు. శ్రీ జి. వెంకట్రామిరెడ్డి (అధ్యక్షులు) యం. పీబుల్ రెడ్డి (కార్యదర్శియస్. చిన్న రెడ్డి, యస్ కొండారెడ్డి, నారపరెడ్డి, యీశ్వర రెడ్డి, పంజన్న, వెంకటసుబ్బారెడ్డి మున్నగు వారు. తరువాత శ్రీ హాట్టిగ్ శ్రీరాములుగారి పట్ల హానుభూతి తెలియపరుస్తూ, తక్షణం ఆంధ్రరాష్ట్రం నిర్మించాలనీ, శిస్తురెమిషను యివ్వాలనీ, రైతులు చెల్లించవలసిన అప్పులపై మారిటోరియం ప్రకటించాలనీ, గంజి కేంద్రాలు తెరవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కడపజిల్లా ఉపాధ్యాయ సంఘ సమావేశం

కడప, డిసెంబరు 11: జిల్లా ఉపాధ్యాయ సంఘ సభ్యులు యిటీవల శ్రీ రామస్వామిగారి అధ్యక్షతను పులివందల గ్రామంలో సమావేశమై జిల్లా బోర్డువారి యాజమాన్యం క్రింద వున్న సెకండరీ పాఠశాలల్లో ప్రభుత్వ స్కేళ్ళ ప్రకారం జీతాలివ్వాలని, యీసంగతి ప్రభుత్వ దృష్టికి తేవాలని తీర్మానించారు.

వ్యాధిమూలంగా సెలవు పెట్టిన రోజుల్లో గూడ మామూలు జీతాలివ్వాలని తీదనుగుణ్యంగా ప్రభుత్వ నిబంధనలను మార్చు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల, యస్. జి. ఒ. ల పిల్లలకు జీతం విషయంలో కొన్ని సౌకర్యాలు కలుగ చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, కళాశాలల్లో చదివే పేటప్పుడు గూడా యీ సౌకర్యం కలుగచేయాలని, యీ ప్రాంతంలో వుండే ప్రస్తుత ఋతు పరిస్థితుల దృష్ట్యా ఋతుప్రాంతాల్లో ఉపాధ్యాయుల పిల్లలకు పాఠశాలలో చదివినంత కాలం పూర్తిగా జీతం మినహాయింపు చేయించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు హిందీని నిర్బంధ భాషగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సంగాపేట యువజన సంఘ కార్యవర్గం

నంద్యాల డిసెంబరు 10: సంగాపేట యువజన సంఘంవారు నేడు సమావేశమై యీ క్రింద కార్యవర్గం ఎన్నుకున్నారు. శ్రీ కె. వెంకటస్వామి (అధ్యక్షులు) యస్. పెదవందయ్య శెట్టి (ఉపాధ్యక్షులు) చెన్నా ఓబులేసు (కార్యదర్శి) యస్. మహానంది (సహాయ కార్యదర్శి) పి. నారాయణ శెట్టి (కోశాధికారి) జి. రామయ్య యస్ చిన్నవంగన్న, కె సుబ్బరాయుడు, కె చిన్నసుబ్బారాయుడు, యస్. వెంకటేశ్వర్లు, టి వి. కన్నయ్యగార్లు. (స్వ వి.)

జాతీయ నాయకుల చిత్రపటావిష్కరణ

నంద్యాల డిసెంబరు 10: నిన్న సాయంత్రం పురపాలక సంఘభవనంలో మహాత్మాగాంధీ, జాలు రాజేంద్ర ప్రసాదు, పండిట్ నెహ్రూ గార్ల చిత్రపటములను పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సేతు మాధవరావుగారు ఆవిష్కరించారు. వీటిని శ్రీ సుబ్బరాయుడు కొట్టినారు బహూకరించారు శ్రీ నిడదవోలు వెంకట సుబ్బయ్యగారు దేశనాయకుల జీవితి విశేషాలు తెలిపి వారి ఆదర్శములకై దేశస్థులంతా కృషి చేయాలని అన్నారు.

నంద్యాల నందికొట్కూరు రోడ్డు నిర్మాణావశ్యకత

నంద్యాల డిసెంబరు 10: శ్రీయుతులు యస్, సుబ్బారెడ్డి, కె. వెంకటశెట్టి యస్ వెంకటరెడ్డి వై. మహానందరెడ్డి, పి. వెంకటకృష్ణారెడ్డిగార్లతో కూడిన రాయబారవర్గము పబ్లిక్ వర్కు సమంత్రి శ్రీ యస్. రంగారెడ్డిగారిని దర్శించి నంద్యాల నుంచి నందికొట్కూరుకు మిషుతూరు మీదుగా ఒక రోడ్డు నిర్మించవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించారు దీని విషయమై తగుశ్రద్ధ తీసుకుంటామని మంత్రిగారు సమాధాన మిచ్చారు.

గుణుపూరుకు ఒరిస్సా మంత్రి రాక

గుణుపూరు, డిసెంబరు 11 ఒరిస్సా రాష్ట్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ నీలయోనిరోతరాయ్‌గారు తమకోరాపుట్టి జిల్లా పర్యటన సందర్భంలో యిక్కడికి 7 వ తేదీన వచ్చారు. గాంధీపార్కులో బహిరంగసభ జరిగింది రాయ్‌గారు ప్రసంగిస్తూ రాజకీయ పక్షాల ఐక్యతతో వ్యవహరించాలనిఅన్నారు తరువాత వారు విజ్ఞాన మిత్రమండలిని దర్శించారు. మండలివారు వినతిపత్రం సమర్పించినపిదప, రాయ్‌గారు లౌడ్ స్పీకరుతో పాటు, ఒక రేడియోను రు 50 లు మండలికి బహూకరించారు,

వామపక్ష సోషలిస్టువర్గం రద్దు

న్యూఢిల్లీ, డిశంబరు 18: వామపక్ష సోషలిస్టు పరిషదుల ఇక్కడ సమావేశమయి తమ వర్గాన్ని రద్దుచేయ నిశ్చయించారు. ఈ పరిషదులు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందాలని అదేశించారు.

సంఘ సంక్షేమ కార్యక్రమ ప్రదర్శనం

లక్ష్మణస్వామి మొదలియార్ గారిచే ప్రారంభోత్సవం

మదరాసు, డిసెంబరు 14: అరవ అంతర్జాతీయ సంఘ సేవా మహాసభ సందర్భమున వివిధదేశాల సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శనము యీ వారం ఉదయం 10-30 గంటలకు తిరువల్లిక్కేణి సముద్ర తీరమునగల యూనివర్సిటీ పరీక్షాహాలులో వైస్ ఛాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారుగారిచే ప్రారంభింపబడ్డది.

సమావేశానికి పలుదేశాల ప్రతినిధులైన స్త్రీలు పురుషులు అరవ అంతర్జాతీయ సంఘసేవ మహాసభాధ్యక్షుడు జార్జి హేన్సు, రెనీ సాండు, (బెల్జియం) డాక్టరు జేవరాజ్ మెహతా, బర్మాలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి యు. కిన్‌మాన్‌లాంట్ మదరాసుప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఆర్ నాగన్ గౌడు గ్రామాభ్యుదయ మంత్రి శ్రీ యస్. పి. బి పట్టాభి రామారావు, మాజీమంత్రులు శ్రీ బి. గోపాల రెడ్డి శ్రీ లోవ్ విక్టోరియా ప్రభృతులు సభా వేదికనలంకరించారు. ప్రార్థనానంతరం ప్రదర్శన కమిటీ అధ్యక్షుడు శ్రీ సంజీరెడ్డిగారు అహూతులకు స్వాగతోపన్యాసము చేయగా, వివిధ దేశాలలో పాటుపడుతున్న సాంఘిక సంక్షేమ కార్యాలను గూర్చి ప్రచారం చేయటానికి యీ ప్రదర్శనం ఏర్పాటు చేయబడినదని యూనివర్సిటీ పరీక్షాహాలులో విదేశాల కార్యక్రమాలు రాజాజీ హాలులో దేశీయ కళావిజ్ఞానము సాంఘిక కార్యక్రమములు ప్రదర్శింపబడియున్నాయని అన్నారు. ఆయా దేశాల నుండి ప్రదర్శనానికి కావలసిన పరంజామాను పంపి సహాయ్యపడిన వారందరికీ వారు కృతజ్ఞతను తెలుపుతూ ప్రదర్శనం ప్రారంభోత్సవం జరుపవలసిందిగా డా॥ ఏ లక్ష్మణస్వామి మొదల్యారుగారిని కోరారు.

డా॥ ఏ లక్ష్మణస్వామి మొదల్యారుగారు అంతర్జాతీయ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శనము ప్రారంభోత్సవం జరుపుతూ అరవ అంతర్జాతీయ సంఘసేవా మహాసభ జరగటానికి మదరాసును సమావేశస్థలంగా నిశ్చయించినందుకు కృతజ్ఞతను వెల్లడించి అట్టి నిర్ణయము జరిగియుండుట మదరాసు నందు స్త్రీలు పురుషులు కొనసాగించే సాంఘిక సంక్షేమ కార్యాలను శ్లాఘించడమని భావించుచున్నామని అన్నారు. సాంఘికసేవ తమకన్నా హీనస్థితిలోనుండేవారిని తామే మా ఉద్ధరిస్తున్నామనే భావంతో కాకుండా మానవసౌభ్రాతృత్వ సాధనమనే ఆశయసిద్ధికి సమిష్టిగా కృషి చేస్తున్నామనే భావన సంఘసేవాపరులకు ఉండాలనిఅన్నారు సంఘసేవాకార్యములవల్ల సహాయ్యం పొందినవారే కాకుండా సహాయ్యమొసగే వ్యక్తులుకూడా ధన్యులయ్యేదరు. సాంఘికసేవ యిదివరకు మరికొద్దిదేశాలలో లేక యిపుడు శాస్త్రంగాను కళగాను పరిణమించియున్నది సంఘ సేవా శాస్త్రము తెలుసుకోటానికి మదరాసులో సాంఘిక సేవాస్కూలు ఏర్పాటైయున్నది. సంఘసేవా కార్యక్రమం యేరీతిగా కళవుతుందనే సంగతి యీ ప్రదర్శన నిరూపించగలదు. సాంఘిక సేవను విద్యుక్త ధర్మముగా పెంచాలిగాని అధికస్థితి భావంతో తలపెట్టరాదు సాంఘిక సంక్షేమ కార్యక్రమము కళగా తెలుసుకోటానికి యీ ప్రదర్శనము యెంతేని ఉపకరించగలదనిఆశించారు. అంతర్జాతీయ మహాసభకు వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులకు కృతజ్ఞతను తెలిపారు.

మహాసభాధ్యక్షులు జార్జి హేన్సు గారు మదరాసు ప్రజలు యీ సమావేశానికి అతి చక్కని ఏర్పాట్లుచేసి ప్రతినిధులకు అత్యంత సౌకర్యముగా వసతులు కలుగజేసి యున్నందున కృతజ్ఞతను తెలియజేశారు. వివిధ దేశాల వారు పరస్పరము ఒకరినొకరు తెలుసుకోటానికి యీ మహాసభ చాలా ఉపకరించగలదనిన్నీ ప్రదర్శనమును చూచి అందరూ మెచ్చుకో గల్గుదురని తమ భావిస్తున్నామని అన్నారు.

1952 సంవత్సరంలో మదరాసు నగరమున జరుగుతున్న యీ అంతర్జాతీయ సంఘసేవా మహాసభ సాంఘిక సేవా చరిత్రలో చిరస్థాయిగా నిలువగలదని జార్జి హేన్సుగారు అన్నారు.

శ్రీ గోవిందస్వామి నాథన్ గారు యీ ప్రదర్శనమును ఏర్పాటు చేయడానికి తోడ్పడ్డవారందరికీ ధన్యవాదాలర్పించారు.

పై ప్రదర్శనము యీనాటినుండి 21 వ తేదీ వరకు సా. 4-30 నుండి 7-30 గంటల వరకు జరుగుతుంది దీనికి ప్రవేశం ఉచితం. ఈస్థలం విదేశాల సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ప్రదర్శింపబడియున్నవి. రాజాజీహాలు బాల్కనీలో దేశీయకళ సంస్కృతి సాంఘిక సంక్షేమ కార్యాలు ప్రదర్శింపబడియున్నాయి రాజాజీహాలులో ప్రదర్శనము ప్రతిరోజు ఉదయం 8 నుండి 10 వరకు మధ్యాహ్నం 12-30 నుండి 2-30 వరకు సా. 4-30 నుండి 7-30 గంటలవరకు తెరువబడి ఉంటుంది. ప్రతినిధులకు ప్రవేశం ఉచితము. ఇతరులకు ప్రవేశంరుసుం రెండు రూపాలు.

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పి గన్నిరామన్ గారిని డైరెక్టర్ ఆఫ్ లీగల్ స్టడీస్ గా మద్రాసు ప్రభుత్వంవారు నియమించారు.

అంతర్జాతీయ సమాజ సేవక మహాసభ

గవర్నర్ శ్రీ ప్రకాశ ప్రారంభోపన్యాసం

మదరాసు, డిసెం 14 అరవ అంతర్జాతీయ సమాజసేవకమహాసభ ఇవ్వాళ రాజాజీహాలు ప్రాంగణములో ప్రత్యేకంగా వేసి చక్కగా అలంకరించబడిన పందిరిలో అంతర్జాతీయ మహాసభ ఆర్గనైజింగు కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జేవరాజ్ మెహతా అధ్యక్షతనుప్రారంభమైంది. మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశా మహాసభను ఉపక్రమించారు.

సుమారు 18 వందలమంది ప్రతినిధులు హాజరయ్యారు. అందులో 800 మంది విదేశాలనుండి వచ్చినవారు మిగిలినవారు దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి వచ్చినవారున్నారు. ఇతరదేశాల నుండి వచ్చినవారి వివరాలను ఆస్ట్రేలియా 7, బెల్జియం 15, బర్మా 6, కెనడా 14, సిలోన్ 12, చిలీ 2, ఫ్రాన్సు 41, పశ్చిమజర్మనీ 1, గ్రీసు 8, ఇండోనేషియా 4, ఇజ్రాయిల్ 8, ఇటలీ 1, జపాన్ 5, నెదర్లాండ్సు 2, పాకిస్తాన్ 21, ఫిలిప్పైన్సు 8, సిరియా 2, సింగపూర్ 4, స్విడన్ 2, స్విట్జర్లాండ్ 4, టాంగ్ కై కా 1, తాయిలాండ్ 1, ట్రినిడాడ్ 1, ఉగాండా 1, యునైటెడ్ కింగ్‌డం 17. అమెరికా 99 ఐక్యరాజ్య సమితివారి అనుబంధ సంస్థలు 18, యూగోస్లేవియానుండి 2 రు వచ్చారు.

మదరాసు ప్రతినిధులలో ప్రభుత్వ మంత్రులు వ్యాయమూర్తులు, శాసన సభాసభ్యులు, విద్యావేత్తలు, అవధికారప్రముఖులు వున్నారు.

ఉదయం గవర్నరు శ్రీ ప్రకాశా సభాస్థలికి వచ్చేసరికి మదరాసు పోలీసు బ్యాండువాయిద్యం చేసింది. వేదిక మీద అత్యుత్కర్షకముంటే సభిలోపాల్గొంటున్న వివిధ దేశాల ప్రతినిధి వర్గనాయకులు మదరాసు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆసీనులయ్యారు.

మదరాసు ఆహ్వానసంఘం వివిధ ఉపసంఘములుగా ఏర్పడి ప్రతినిధుల సౌకర్యాలను చూస్తున్నది. నగర పోలీసు చక్కటి బందోబస్తు ఏర్పాట్లు చేసింది. హాస్టలు అధికార్లు ప్రతినిధుల సౌకర్యం నిమిత్తం లెజిస్లేటర్సు హాస్టల్లో పోస్టాఫీసు ఏర్పాటు చేశారు. ప్రేక్షకులకు పందిరిచుట్టూ స్థానములు ఏర్పాటుచేశారు వేదికపై వసుకపథిలో పాల్గొంటున్న దేశాలు చిత్రించబడిన పెద్ద పటము అమర్చబడింది. సభిని చూస్తుంటే అంతర్జాతీయ వాతావరణము సోదరభావము, సహకార భావము ఉట్టిపుడుతూవుంది. అయితే రష్యా, చీనాలు లేని లోపం కనిపిస్తోంది.

గవర్నరు సభిని ప్రారంభిస్తూ మానవునకు విచారము కష్టమే సమస్యలుగా వున్నాయనీ సృష్ట్యాదినుండి వానికి కారణములను అన్వేషించి నివారణ మార్గములను అన్వేషిస్తూనే వున్నాడన్నారు.

ట్రజరర్ జనరలు శ్రీమతి సుజీ స్టార్ ఆర్. బి. బిల్మోరియా రిపబ్లిక్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి, మదరాసు ముఖ్యమంత్రి, మాంట్ బాటన్ పతినుండి వచ్చిన సందేశములను చదివారు.

మదరాసు గవర్నరు సభిని ఉపక్రమిస్తూ ఇంకా ఇల్లా అన్నారు - "వివిధ దేశాలనుండి వచ్చిన సంఘసేవకులను ఆహ్వానించే అవకాశం లభించినందుకు కొంతియూనాంతో మనుగా వుంది. ఈ మహాసభను ఉపక్రమించే అవకాశం లభించటం మహాభాగ్యం అనుకుంటున్నాను సామాన్యమానవుడు లందరికీ తోచినటుగనే వాకుకూడా జీవితములో వుంటే అసమానము, అసంగతాలు కనిపిస్తూ ఉంటాయి. సాగరికతా పరిణామములో ఇది తప్పదనుకుంటాను. పూర్వం కంటె ఇప్పుడు మనిషీ మనిషీ మధ్య వ్యత్యాసాలు ఎక్కువగా వున్నాయి జీవనప్రమాణము పెంపొందించే విషయము మహాసభ చర్చించనున్నది నాగరికత వివిధప్రాంతాలలో వివిధరీతుల పరిణామం పొందింది గనుక ఇటువంటి విషయాన్ని అంతర్జాతీయ వేదికపై చర్చించటం సబబు ఏదో ఒకవర్గము, సమూహముపైకి రావాల సేవాదిని కానుకయితే జీవనప్రమాణములను ఆర్థిక పరిస్థితులు, వాతావరణ సాంఘికపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించాలని సూచిస్తున్నాను ఈ సందర్భమున మహాత్మాగాంధీ లక్ష్యాలు పద్ధతులు చాలవరకు సహాయపడగలరనుకుంటున్నాను. అమహావ్యక్తి వ్యక్తిగతజీవితమును నిరాడంబరముగా, పవిత్రముగా, ఉదారముగా గడిపారు. అన్ని దేశాలు తూర్పు, పడమర, ఉత్తరము, దక్షిణముల నుండి వచ్చిన మనము అంతా సోదర భావముతో వ్యవహరించి ఒకరినొకరు అర్థం చేసుకుంటే మనము సమస్యలన్నింటనీ సులభముగా పరిష్కరించుకోగలము. దుఃఖము పెద్దసమస్యగావుంది. బుద్ధుడు కూడా దుఃఖ నిర్మూలనకొరకు మానవులలో దయాదాక్షిణ్యములు కలుగచేయుటకు ఉద్యమం ప్రారంభించి వున్నారు. కనుక ముందుపరిష్కరించవలసింది ప్రధాన సమస్య దుఃఖము. మానవుడు యుగయుగాలు గా దుఃఖమునకు కారణములను నివారణోపాయములను అన్వేషిస్తున్నాడు. సంఘసేవకులయిన మీఅందరిముందు వున్న కార్యక్రమం కూడా అదే అన్నారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు రాజకుమారి అమృత్ కౌర్ సభికులకు ప్రతినిధులకుస్వాగతమిచ్చారు (స్వాగతోపన్యాసం విన్నపి ప్రకటించాం)

తరువాత మహాఎలాస్యాయుడు డాక్టర్ జేవరాజ్ మెహతా ప్రసంగంలో ఇల్లా చెప్పారు.

"ఇంతమంది సంఘ సేవకులు, వివిధ దేశాలకు సంబంధించిన వారు ఆశయం అందులో ముఖ్యంగ భారతి భూమిలో సమావేశమై బడుగు దేశాలకు సంబంధించిన పనిగాక యావత్ప్రపంచానికి సంబంధించిన సమస్యలుంచి చర్చించుట ఇది మొదలనుకుంటున్నాను మానవ జాతిఅంతా ఒక్క జేవనసంఘ సేవకులు ఏవాడో గ్రహించారు. పేదరికము దుఃఖము ఎక్కడవున్నా ప్రపంచ శ్రేయస్సుకు, సౌభ్యానికి ప్రమాదకారణమౌతుందని గ్రహించి అవాంఛిత సాంఘిక శక్తులను తొలగించుటకు ఏకోన్ముఖ కార్యక్రమమునకు పూనుకున్నారు

బడుగుదేశాలలో వ్యాపించి వున్న రోగమును నిర్మూలించుట ముందు చాలా అవసరం. విద్యా విషయంలో కూడ అభివృద్ధి అవసరం. ప్రాథమిక విద్య పిల్లలందరికీ సమానముగ లభించాలని అనేక దేశాలు అంగీకరించినా అది సాధ్యంకాకుండా వుంది. చాలా దేశంలో జనన సంఖ్య పెరిగినందువలనూ ఆయుః ప్రమాణము తక్కువ అవుట వలనూ బడికివెళ్ళే ఈడుగల పిల్లల సంఖ్య పెరిగి ఈ సమస్య మరీ జటిలమైంది. పని, ఉద్యోగం గురించి చూడాలా ఇంకను వ్యవసాయమే ప్రధాన పరిశ్రమగ వుండిపోయి బహుజనము దానిమీదఆధారపడవలసి వుంది. ప్రపంచంలో 60 నుండి 90% వరకు వ్యవసాయము దానికి సంబంధించిన పనిలోనే వున్నారు. జీవన ప్రమాణము అనేది వుంది ఈ విషయములో భారతీయ దృక్పథము వినుసరించి జీవన ప్రమాణము అంటే ఆర్థిక విషయమే గాక సంస్కృతి కూడ చేరుతుంది కోరికలు ఒక పరిమితికి మించిన వ్యక్తి అభ్